సాక్షి 24|7

చిత్తూరు

ఆదివారం 20-8-2017

SUNDAY SPECIAL

నడిరేయి ఏ జాములో..



తిరుమలలో అర్ధరాత్రి నుంచి సుప్రభాతం వరకు చిత్రమాలిక .. సెంటర్‌స్ప్రెడ్‌లో



కురిసే.. మెరిసే...


తిరుపతి నగరంలో శనివారం రాత్రి వర్షం కురిసింది. కాస్సేపటికి వాతావరణం తెరిపిచ్చింది. అప్పటివరకూ కురిసి అలసిన మేఘాలు మెరుస్తూ నిష్క్రమించాయి. విద్యుద్దీప కాంతులీనుతున్న నగరానికి ఈ మేఘాలు వెండి ఆభరణాలుగా ఇలా తళుకులద్దాయి..

ఫొటో: ఐ సుబ్రహ్మణ్యం, తిరుపతి

చింత తీర్చని చినుకు

కొద్దిరోజులుగా అడపాదడపా వరుణుడు కరుణిస్తున్నాడు. గతేడాది ఇదే సీజనుతో పోల్చితే ఇప్పుడు కురుస్తున్న వర్షాలు రైతులకు ఆశాజనకమే. కానీ క్షేత్రస్థాయి పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. వరుస కరువుతో నెర్రెలిచ్చిన నేలకు ఈ తడి సరిపోవడం లేదు. భూగర్భ జలాలు అందనంత లోతుకు పోయాయి. అందుకే నీరందడం లేదు. సాగు చేద్దామంటే రైతుకు ధైర్యం చాలడం లేదు. మరికొంత వర్షం పడితే తప్ప పరిస్థితిలో మార్పు రాదు.

- కరుణిస్తున్న వరుణుడు
- సాధారణ వర్షపాతానికి చేరువుగా గణాంకాలు
- వరుస కరువుతో చల్లారని భూతాపం
- ఇంకిపోతున్న జలాలు
- సాగుపై రైతన్న ఊగిసలాట



చిత్తూరు, సాక్షి: వరుసగా రెండేళ్ల కరువుతో భూగర్భజలాలు అథఃపాతాళానికి పడిపోయాయి. సాగునీరే కాదు తాగునీటికి కూడా ఇబ్బంది పడ్డారు ప్రజలు. వర్షాకాలం వచ్చి రెండు నెలలకు పైగా అవుతోంది. ఇప్పుడిప్పుడే వర్షాలు పడుతున్నాయి. కానీ భూతాపం ఇంకా చల్లారలేదు. పడిన నీరు పడినట్లే ఇంకిపోతోంది. ఫలితంగా చెరువులు, కుంటలు నిండటం లేదు. బోర్లలో నీటి మట్టాలు పెరగడం లేదు. జిల్లాలోని చిన్నాచితక రిజర్వాయర్లన్నీ నిండుకున్నాయి. జిల్లాలోని తూర్పు మండలాల్లో అధికంగా సాగయ్యే వరి ఈసారి సగం కూడా సాగవలేదు. కాకుంటే కొన్ని మండలాల్లో తాగునీటి కష్టాలు మాత్రం

- మిగతా 2లో

ఇళ్ల స్థలాల పేరుతో మోసం 3లో

తుడా చైర్మన్‌కు అవమానం 2లో

పాముకాటుతో చిన్నారి మృతి


కిరంత్

పెద్దతిప్పసముద్రం: పాముకాటుతో మండలంలోని పట్టెంవాండ్లపల్లి పంచాయతీ కమ్మచెరువు బీసీ కాలనీకి చెందిన ప్యాయల మంజునాథ్, పవిత్ర దంపతుల కుమారుడు కిరంత్ (3) మృతిచెందాడు. శనివారం వేకువజామున పవిత్ర నిద్రలేచి పనులు చేస్తుండగా పాము ఇంట్లోకి చొరబడి కాటేసింది. గమనించిన కుటుంబ సభ్యులు చిన్నారిని కర్ణాటక రాష్ట్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఒక్కగానొక్క కుమారుడు చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. బిడ్డను పోగొట్టుకున్న ఆ తల్లి రోదనలు చూపరులను కంటతడి పెట్టించింది.

ఏఆర్‌లో 26 మంది రైటర్ల తొలగింపు

చిత్తూరు అర్బన్: చిత్తూరు పోలీసు శాఖలోని ఆర్ముడు రిజర్వ్ (ఏఆర్) విభాగంలో అనధికార విధులు నిర్వర్తిస్తున్న 26 మంది రైటర్లను తొలగిస్తూ ఎస్పీ ఎస్వీ.రాజశేఖర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. ఏఆర్‌లో అవినీతి అక్రమాలపై 'సాక్షి' దినపత్రికలో వరుస కథనాలు రావడంతో ఎస్పీ విచారణకు ఆదేశించారు. పలువురు డీఎస్పీలు, ఆర్ఐల వద్ద అనధికారికంగా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు విధులు నిర్వర్తిస్తున్నట్లు ఎస్పీ గుర్తించారు. వీరిని తక్షణం ఆ విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనల మేరకు మాత్రమే సిబ్బందిని ఉపయోగించుకోవాలని సూచించారు. మరో వైపు గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఆర్ఎస్ఐ సురేష్‌రెడ్డిని కల్యాణీ డ్యాం పోలీసు శిక్షణ కేంద్రానికి బదిలీ చేశారు. మరో అధికారిని సైతం అక్కడికి బదిలీ చేయనున్నట్లు తెలిసింది. ఏఆర్ విభాగాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై కింది స్థాయి అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు లోపు పిల్లలకు వేస్తున్న మీజిల్స్, రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ల వివరాల ఆన్‌లైన్ నమోదును తప్పనిసరిగా చేపట్టాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ విజయగౌరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆమె సమీక్షించారు. వ్యాక్సిన్లు వేయడంతో పాటు పిల్లల వివరాలను ఆన్‌లైన్ నమోదు చేసేందుకు ఔటరీచ్‌లోని యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. యాప్‌పై సందేహాలుంటే 9966555925లో సంప్రదించాలని సూచించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రామనారాయణరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ జానకీరావు, గణాంకాధికారి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

చేనేతను జీఎస్టీ నుంచి మినహాయించాలి

మదనపల్లె సిటీ : చేనేతను జీఎస్టీ నుంచి మినహాయించాలని చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వీరనాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలో శనివారం చేనేత కార్మికులతో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయం తరువాత చేనేత రంగంపై ఆధారపడి ఎక్కువ మంది జీవనం సాగిస్తున్నారని తెలిపారు. జీఎస్టీ కారణంగా చేనేత రంగం కుదేలవుతుందన్నారు. చేనేతకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర జౌళిశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి హామీలు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జనసమాఖ్య నాయకులు గుద్దిటి సుధాకర్, వీరభద్ర, రామమోహన్, మురళి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

తుడా చైర్మన్‌కు అవమానం

- అతిథి గృహం వద్ద అడ్డుకున్న పోలీసులు
- సీఎంను కలవకుండానే తిరుగుముఖం


లోనికి పోకుండా నరసింహయాదవ్‌ను అడ్డుకుంటున్న పోలీసులు


నరసింహయాదవ్‌కు నచ్చజెబుతున్న పులివర్తి నాని

సాక్షి ప్రతినిధి, తిరుపతి :

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) చైర్మన్ నర్సింహయాదవ్‌కు శనివారం ఉదయం ఘోర అవమానం జరిగింది. తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలో ఉన్న ముఖ్యమంత్రిని కలిసేందుకు వెళ్లగా మెయిన్ గేటు దగ్గరే పోలీసులు అడ్డుకున్నారు. తాను తుడా చైర్మన్ అని, పార్టీలో సీనియర్ నాయకుడనని చెప్పినా పోలీసులు వినిపించుకోలేదు. లోపలికి పంపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పలుమార్లు నచ్చజెప్పేందుకు నర్సింహయాదవ్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చుట్టూ పార్టీ కార్యకర్తలు, దిగువ స్థాయి నాయకులు, మీడియా వారు ఉన్నారని, తాను సీఎంను కలవాల్సిన అవసరం ఉందని బతిమాలినా పోలీసులు ససేమిరా అన్నారు. చిర్రెత్తుకొచ్చి పక్కనే ఉన్న సిమెంట్ దిమ్మె మీద కూర్చుండిపోయారు. 'సీఎం బయటకు వచ్చినపుడు మీ సంగతి తేలుస్తా' అంటూ పోలీసులపై రుసరుసలాడారు. కొద్దిసేపటికి సమాచారం తెలుసుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని అక్కడికొచ్చి ఆయన్ను సముదాయించి లోనికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. మొదట రానని మొండికేసిన నర్సింహయాదవ్ మీడియా చూస్తుండటంతో తప్పదన్నట్లు లోనికి వెళ్లారు. అయితే ఆయన సీఎంను కలిసే అవకాశం లేకుండా వెనుదిరిగినట్లు సమాచారం.

చిన్నాచితకా వాళ్లను పంపారు..

పోలీసుల తీరుపై నర్సింహయాదవ్ ఒక దశలో మండిపడ్డారు. ఎవరెవర్ని లోనికి అనుమతించాలో, ఎవర్ని పంపకూడదో తెలియకుండానే ప్రొటోకాల్ ప్రాధాన్యత మరిచి పోలీసులు వ్యవహరించడం దారుణమని తన సహచరుల దగ్గర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెల్సింది.

శతాధిక వృద్ధుడి మృతి

ఊరినిండా ఆయన కుటుంబ సభ్యులే


వెంకటప్ప (ఫైల్)

గంగవరం: మండలంలోని కీలపట్ల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు వెంకటప్ప(ఆధార్ కార్డులో 104 సంవత్సరాలు) శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఇతనికి 9మంది కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. అందులో ఒక కూతురు, కుమారుడు మృతిచెందారు. ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యుల సంఖ్య 242. ఆ ఊరంతా ఆయన కుటుంబ సభ్యులే కనిపిస్తారు. ప్రస్తుతం నాలుగో తరం కుటుంబ సభ్యులతో గడుపుతూ శుక్రవారం మృతి చెందాడు.

హెల్మెట్ ధరించే వాహనాలు నడపాలి

కలెక్టర్ ప్రద్యుమ్న

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు సేఫ్టీ సమావేశం నిర్వహించారు. ద్విచక్రవాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలిపారు. ఓవర్ స్పీడ్ తగ్గించాలని ఆయన సూచించారు. సెలవు రోజుల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, సూచికలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. 258 ప్రమాదాల లోకేషన్లను గుర్తించడం జరిగిందని, ఇందులో 73 లోకేషన్లల్లో మాత్రమే సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 165 లోకేషన్లల్లో కూడా సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని ఆయన తెలియజేశారు. సమావేశంలో ఎస్పీ రాజశేఖర్‌బాబు, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతి పాల్గొన్నారు.

తాగునీరు, విద్యుత్ సౌకర్యం తప్పనిసరి

అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని శిశుసంక్షేమ శాఖ అధికారిణి లక్ష్మీని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. శనివారం రాత్రి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. చెరకు పంటలకు డ్రిప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టుసాగుపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జేడీని ఆదేశించారు.

లబ్ధిదారుల ఎంపికలో టీడీపీ పెత్తనం


అధికారి పక్కనే కూర్చున్న టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి రూరల్: మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగులకు రుణాల మంజూరు కోసం లబ్ధిదారుల ఎంపికలో టీడీపీ నేతలు పెత్తనం చెలాయిస్తున్నారు. రెండు రోజులుగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. శనివారం తొండమాన్‌పురం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. టీడీపీకి చెందిన నాయకులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారి పక్కనే కూర్చొని, తమకు కావాల్సిన వారిని ఎంపిక చేయిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఇంటర్వ్యూలు నిర్వహించేటప్పుడు ప్రజాప్రతినిధులకు అక్కడ పనేమిటని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇంటర్వ్యూలు నిర్వహించేటప్పుడు సెలక్షన్ కమిటీ సభ్యులు ఉండవచ్చని ఇన్‌చార్జి ఎంపీడీఓ మహ్మద్ రఫీ తెలిపారు.

చింత తీర్చని చినుకు

మొదటిపేజీ తరువాయి

తీరే అవకాశం ఉంది. మరో రెండు నెలలు వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే ఇప్పుడు వేసిన పంట, రబీపై ఆశలు పెట్టుకోవచ్చు.

25.36 మీటర్ల లోతులో నీటి మట్టాలు..

జూన్ మొదటి నుంచి ఇప్పటి వరకు సగం వర్షాకాలం ముగిసింది. జిల్లా వ్యాప్తంగా ఆగస్టు మొదటి వారం వరకు సాధారణ వర్షపాతం 117.4 మిల్లీమీ టర్లు కాగా 100.3 మిల్లీమీటర్ల వర్షపాతం కురి సింది. 32 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. గుడిపల్లి, చిత్తూరు, కార్వేటినగరం, పెనుమూరు, కేవీబీ పురం, పెదమండ్యం, ములకలచెరువు, తిరుపతి అర్బన్, రూరల్ మండలాల్లో సాధారణం కన్నా 20 శాతం అధికంగా వర్షం కురిసింది. జీడీ నెల్లూరు మండలంలో మాత్రమే సాధారణ వర్షపాతం కంటే 67 శాతం తక్కువ కురిసింది. గణాం కాలు చూస్తే సీజన్ అనుకూలంగానే ఉన్నాయి. కానీ భూగర్భజల వనరుల శాఖ జులై నెలాఖరుకు ఇచ్చిన తాజా నివేదిక పరిశీలిస్తే జిల్లాలో దుర్భర పరిస్థితులు వెంటాడుతూనే ఉన్నాయని చెప్పవచ్చు. జూన్ కంటే ముందు 25.36 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలం ఇప్పుడు 24.29 మీటర్లలో ఉంది. ఇది 60 శాతానికి తగ్గితే కానీ కష్టాలు తీరవు. గుడిపాల, నిమ్మనపల్లి, పాలసముద్రం, సోమల మండలాల్లో మంచి వర్షం కురిసింది. మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు నియోజకవర్గాల్లో భూగర్భజలాలు ఇంకా సరాసరి 50 మీటర్ల లోతులోనే ఉన్నాయి. గుడిపాల, నిమ్మనపల్లి, పాలసముద్రం మండలాల్లో 27 మీటర్ల నుంచి 22 మీటర్ల వరకు వచ్చింది. అయితే తాగునీటి సమస్య మాత్రం కొంతమేర తగ్గింది.

సంక్షోభంలో వరిసాగు..

జిల్లాలోని తూర్పు మండలాల్లో వరి గణనీయంగా సాగవుతుంది. జిల్లాలో వరి సాధారణ విస్తీర్ణం 17 వేల హెక్టార్లు. ఈ సంవత్సరం మాత్రం ఇప్పటి వరకు కేవలం ఆరు వేల హెక్టార్లలో మాత్రమే సాగయింది. తాజా వర్షాల వల్ల కొన్ని చోట్ల కుంటల్లో నీరు చేరింది. బోర్లు రీచార్జ్ య్యాయి. ఈ సీజన్‌కు వరకు కొంతమేర పంట సాగు చేసుకునేందుకు ఏ ఇబ్బందీ లేదు. అయినా రైతుల ముఖంలో మాత్రం ఆనందం కనిపించడం లేదు. జిల్లాలో పంటలు సాగయ్యే సాధారణ విస్తీర్ణం 2.11 లక్షల హెక్టార్లు. ఇప్పటి వరకు 1.50 లక్షల హెక్టార్ల మేరకు సాగయింది. 1.04 లక్షల హెక్టార్లు ఆరుతడి పంటలైన వేరుశనగ, ఇతరాలు సాగయ్యాయి. పంటల సాగు సగానికి తగ్గడానికి కారణం ప్రధానంగా భూగర్భజలాలు పాతాళానికి చేరుకోవడమే.

ఇళ్ల స్థలాల పేరిట మోసం

- ఇద్దరు నిందితుల అరెస్టు
- వీవీఆర్ హౌసింగ్ ఎండీ కోసం గాలింపు



నిందితులు కె.రసరాయ నాయుడు, కె.వెంకటరవిచంద్రను విచారిస్తున్న డీఎస్పీ టి.వెంకటకొండారెడ్డి, సీఐ ఎ.సత్యనారాయణ

సాక్షి ప్రతినిధి, తిరుపతి : తిరుమల గ్రీన్ గార్డెన్స్ పేరిట ఇళ్ల స్థలాల వెంచర్లు వేశామని నమ్మబలికి వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు కొనుగోలు దారుల నుంచి డబ్బులు వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు బడా మోసగాళ్లను తిరుపతి క్రైం పోలీసులు అరెస్టు చేశారు. క్రైం డీఎస్పీ కొండారెడ్డి శనివారం విలేకరులతో మాట్లాడుతూ కేసు వివరాలను వెల్లడించారు. కృష్ణా జిల్లా పెడన మండలం బల్లిపర్రుకు చెందిన వాకా వాసుదేవరావు తిరుపతిలో వీవీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట కార్యాలయాన్ని ప్రారంభించాడన్నారు. వ్యాపార వ్యవహారాలు చూసుకునేందుకు శ్రీకాళహస్తి, తిరుచానూరు ప్రాంతాలకు చెందిన కె.రసరాయనాయుడు, కె.వెంకట రవిచంద్రను నియమించుకున్నాడని తెలిపారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, తిరుపతి పరిసరాల్లో రియల్ వ్యాపారం చేస్తున్నామని, సులభ వాయిదాల్లో నగదు చెల్లింపులు జరిపితే ఖాళీ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రచారం చేశారు. దీంతో తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి ప్రాంతాలకు చెందిన అనేక మంది ఇంటి స్థలాల కోసం స్కీముల్లో చేరి నెలవారి చెల్లింపులు జరిపారు. పది నుంచి 12 నెలలు గడిచాక అనుమానం వచ్చిన ఒకరిద్దరు కొనుగోలు దారులు ప్లాట్లు ఎక్కడో చూపాలని నిలదీయడంతో బోర్డు తిప్పేసి ముగ్గురూ పరారయ్యారు. అప్పటికే మూడు ప్లాట్ల కోసం రూ.1.80 లక్షలకు పైగా చెల్లించిన రేణిగుంటకు చెందిన ఎన్.గీత గత నెలలో అర్బన్ ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ముగ్గురిపై 420 కేసు నమోదు చేసి గాలింపు ప్రారంభించారు. శనివారం ఎయిర్‌బైపాస్ రోడ్డులో రసరాయ నాయుడు, రవి చంద్ర ఉన్నట్లు తెల్సుకుని వెళ్లి అరెస్టు చేశారు. వీవీఆర్ హౌసింగ్ ఎండీ వాసుదేవరావు కోసం గాలింపు విస్తృతం చేశామని డీఎస్పీ కొండారెడ్డి పేర్కొన్నారు. వాసుదేవ రావుపై ఇంతకు ముందే పంజాగుట్ట, అనంతపురం జిల్లా కస్పాపురం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయనీ తెలి పారు. అతను కొనాళ్లు రిమాండ్‌లో ఉన్నట్లు వివరించారు. కేసును త్వరితగతిన కొలిక్కి తెచ్చిన సీఐ సత్యనారాయణను డీఎస్పీ అభినందించారు.

కారు ఢీకొని వృద్ధురాలి దుర్మరణం


మృతి చెందిన చెన్నమ్మ

మదనపల్లె సిటీ : కారు ఢీకొనడంతో వృద్ధురాలు దుర్మరణం చెందిన సంఘటన శనివారం మదనపల్లె రూరల్ దుబ్బిగానిపల్లె వద్ద జరిగింది. పెద్ద మండ్యం మండలం పాపేపల్లికి చెందిన పాపిరెడ్డి భార్య కె.చెన్నమ్మ(80) కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తోంది. భర్త మృతి చెందడంతో పదేళ్ల నుంచి కొత్తవారిపల్లె పంచా యతీ ఓబుల్‌రెడ్డిగారి పల్లె వద్దనున్న కుమార్తె శకుంతల వద్ద ఉంటోంది. శనివారం ఉదయం పొలం వద్దకు వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా కర్ణాటక నుంచి తిరుపతికి వెళుతున్న కారు ఢీ కొంది. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు కారును వెంబడించి డ్రైవర్‌ను పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ సునిల్‌కుమార్ అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

- ఇద్దరికి తీవ్ర గాయాలు

పెద్దపంజాణి : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మండలంలోని ముత్తుకూరు సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని అమ్మరాజుపల్లి హరిజనవాడకు చెందిన మునిరత్నం పలమనేరు హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎం సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. పనుల నిమిత్తం పుంగనూరుకు వెళ్లి తిరిగి వస్తుండగా ముత్తుకూరు సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన మునిరత్నం అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక ద్విచక్ర వాహనంలో ఉన్న ఇద్దరూ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్థానికుల సమాచారంతో పెద్దపంజాణి పోలీసులు అక్కడికి చేరుకుని క్షతగాత్రులను పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హత్య కేసుల్లో నిందితుల అరెస్టు

బంగారుపాళెం, మదనపల్లె మండలాల్లో జరిగిన రెండు హత్య కేసుల్లో నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. విలేకరులకు వివరాలు వెల్లడించారు.

పలమనేరు : బంగారుపాళ్యం మండలం టేకుమందలో వ్యక్తి హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్టు డీఎస్పీ శంకర్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. టేకుమందకు చెందిన శ్రీరాములు ఈ నెల 16న తన భార్య రాణెమ్మ, కుమార్తె ప్రియాంకతో కలిసి పొలం వద్ద ఉండగా అదే గ్రామానికి చెందిన చకోదరయ్య, తులసి, సురేష్, కోదండయ్య భూతగాదాలతో దాడి చేశారని తెలిపారు. దీనిపై బాధితుడు అదే రోజు బంగారుపాళ్యం పోలీసులకు ఫిర్యాదు చేశాడన్నారు. అదే రోజు సాయంత్రం ఇంటికి వెళుతున్న శ్రీరాములును నిందితులు కర్రలు, ఇనుప రాడ్లుతో కొట్టి తీవ్రంగా గాయపరిచారని వివరించారు.

అతను బంగారుపాళ్యం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడన్నా రు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. శనివారం బలిజపల్లి బస్టాప్ వద్ద ఉన్న నలుగురు నిందితులను అరెస్టు చేసినట్టు డీఎస్పీ తెలిపారు.

అత్త హత్య కేసులో..

మదనపల్లె : మదనపల్లెలోని రామక్రిష్ణ వీధిలో ఈ నెల 10వ తేదీన జరిగిన వృద్ధురాలి హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్టు డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ పట్టణానికి చెందిన మునిరత్నం నాయుడు కుమారుడు లోకేష్‌నాయుడు(36) చెడు వ్యసనాలకు బానిసై భార్య గాయత్రి(25)ని వేధించేవాడని తెలిపారు. ఈ నెల 10వ తేదీన గాయత్రిని తల్లి సరోజమ్మ ఎదురుగానే చేయి చేసుకున్నాడని పేర్కొన్నారు. కుమార్తెను కళ్ల ముందే కొడుతుండగా తట్టుకోలేని తల్లి సరోజమ్మ (67) అడ్డుకుందని తెలిపారు. దీంతో లోకేష్‌నాయుడు అత్తను మెడపట్టుకుని గెంటేశాడన్నారు. కింద పడిన ఆమె తలను నేలకేసి కొట్టడంతో మృతిచెందిందనిపేర్కొన్నారు. మృతురాలి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. నిందితుడు లోకేష్‌నాయుడు మదనపల్లె–తిరుపతి రోడ్డులోని ఎస్టేట్ సమీ పంలో ఉండగా శనివారం సాయంత్రం అరెస్టు చేసినట్టు వివరించారు. ఈ సమావేశంలో సీఐ నిరంజన్‌కుమార్, ఎస్ఐ నాగేశ్వరావు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగాలకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

26 నుంచి పవిత్రోత్సవాలు

తిరుపతి అర్బన్: టీటీడీకి అనుబంధంగా వైఎస్సార్ జిల్లా తాళ్లపాకలో వెలసిన శ్రీచెన్నకేశవ స్వామివారి ఆలయంలో ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగుతాయని టీటీడీ అధికారులు తెలిపారు. 25న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ ఉంటుందని పేర్కొన్నారు. 26న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చతుష్టార్చన, యాగశాల పూజ, పవిత్ర ప్రతిష్ట ఉంటాయని తెలిపారు. 27న ఉదయం 9 గంటలకు పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 28న ఉదయం 6 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైదిక కార్యక్రమాలతో పాటు పూర్ణాహుతి, పవిత్ర వితరణ, సాయంత్రం 6 గంటల నుంచి ఉత్సవర్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారుల ఆధ్వర్యంలో హరికథలు, సంగీత కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

నేడు టీ20 క్రికెట్ జట్టు ఎంపిక

యాదమరి: జిల్లా స్థాయి టీ20 క్రికెట్ జట్టును యాదమరి ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు అద్వైత్ తెలిపారు. చిత్తూరు సూపర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక చేస్తున్నామని, ఆసక్తి గల క్రీడాకారులు హాజరుకావాలని కోరారు. సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో ఆడతారని తెలిపారు. మరిన్ని వివరాలకు 970151515, 9550501225లను సంప్రదించాలని కోరారు.

స్పోకెన్ ఇంగ్లిషులో ఉచిత శిక్షణ

తిరుపతి కల్చరల్: ఆడ్రాయిట్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ థియేటర్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లిషులో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ప్రణీత్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల భాషలో పట్టులేక యువత ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. ఆంగ్లంలో మంచి పట్టు సాధించి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా శిక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. ప్రకాశం రోడ్డులోని తమ సంస్థ కార్యాలయంలో ఈ శిక్షణ తరగతులు ఉంటాయని, విద్యార్థులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 23వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7799603405ను సంప్రదించాలని కోరారు.

రేపటి నుంచి ద్రవిడ వర్సిటీలో శిలా శిల్పకళా శిబిరం

గుడుపల్లె : కర్ణాటక శిల్పకళా అకాడమీతో కలిసి ద్రవిడ వర్సిటీలో సోమవారం నుంచి సెప్టెంబరు 5వ తేదీ వరకు శిలా శిల్పకళా శిబిరం నిర్వహిస్తామని డీన్ ఆచార్య శారద తెలిపారు. ఇందులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన 21 మంది శిల్పకళా కళాకారులు పాల్గొంటారని, 16 రోజులు జరిగే ఈ కార్యక్రమంలో వివిధ రకాల శిల్పాలను తయారు చేస్తారని పేర్కొన్నారు. ద్రవిడ వర్సిటీ వీసీ సత్యనారాయణ ఈ శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

నేడు డీఎస్పీ రామ్‌కుమార్ రాక

చిత్తూరు అర్బన్: చిత్తూరు పోలీసు శాఖలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పనిచేస్తున్న ఎన్వీ రామ్‌కుమార్ ఆదివారం నగరానికి రానున్నారు. ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ప్రపంచ పోలీస్, అగ్నిమాపక శాఖల క్రీడా పోటీల్లో రామ్‌కుమార్‌కు స్వర్ణ పతకం లభించింది. చండీగఢ్ ఎస్పీ నవీన్‌కుమార్‌తో కలిసి రామ్‌కుమార్ టెన్నిస్‌లో విజేతలుగా నిలిచారు. ఆయన రాక సందర్భంగా పోలీసు శాఖ భారీ స్వాగత ఏర్పాట్లు చేస్తోంది.

నేటి నుంచి ఆదిభట్ల నారాయణదాసు జయంతి ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆదిభట్ల నారాయణదాసు 153వ జయంతి ఉత్సవాలు తిరుపతిలో ఘనంగా నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలోని ఆదిభట్ల నారాయణదాస విగ్రహానికి పుష్పాం జలి, బృందగానం నిర్వహిస్తారు. ఇదే రోజు సాయంత్రం 6గంటలకు మహతి కళాక్షేత్రంలో సభా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మూడు రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు నారాయణదాస సాహిత్యంపై ప్రముఖ పండితుల పత్ర సమర్పణ, రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసే కళాకారులతో హరికథాగానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

నేడు మనం చారిటీ షో..

శ్రీకాళహస్తి టౌన్ : స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు జబర్దస్త్ కామెడీ షో నిర్వహించనున్నట్లు వే ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంధులు, వికలాంగుల సహాయార్థం నిర్వహించే ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పరీక్ష ఫీజుకు 24వ తేదీ ఆఖరు

పుత్తూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ తృతీయ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ నెల 24వ తేదీలోపు పరీక్ష ఫీజును చెల్లించాలని కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 94404 19368ను సంప్రదించాలని కోరారు.

రేపు తపాలా ఉద్యోగుల బైక్ ర్యాలీ

చిత్తూరు కలెక్టరేట్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు (జీడీఎస్) సోమవారం గాంధీ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ సంఘం కార్యదర్శి రామ్మూర్తి తెలిపారు. ఉద్యోగులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

23న ఎక్సైజ్ వాహనాల వేలం

చిత్తూరు అర్బన్: ఎక్సైజ్ తనిఖీల్లో పట్టుబడ్డ వాహనాలను ఈనెల 23న పూతలపట్టు సమీపంలోని బాటిల్ యూనిట్‌లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు చిత్తూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమద్దయ్య ఓ ప్రకటనలో తెలిపారు. పీలేరు పరిధిలో పట్టుబడ్డ 15 ద్విచక్ర వాహనాలను ఉదయం 11 గంటలకు వేలం వేస్తామని, ఆసక్తి ఉన్న వారు వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

నేడు జూనియర్ సివిల్ జడ్జి పోస్టులకు రాతపరీక్ష

తిరుపతిలీగల్: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు 23 జూనియర్ సివిల్ జడ్జి పోస్టులకు రాతపరీక్ష నిర్వహించనున్నారు. తిరుపతి అంబేడ్కర్ న్యాయ కళాశాలలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. చిత్తూరు, వైఎస్సార్, కర్నూలు, అనంతపురం, నెల్లూరు జిల్లాలకు చెందిన సుమారు 634 మంది పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు జడ్జి జస్టిస్ నవీన్‌రావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి.నాగార్జున, జిల్లా జడ్జి దుర్గారావు, తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి నరసింహారాజులు పరీక్షను పర్యవేక్షించనున్నారు.

తిరుపతి బులియన్

బంగారం

24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 29,860
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,759
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 41,100
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 41.90

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్డ్	స్కిన్‌లెస్
81	91	130	144

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
[illegible]°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి




మూవీస్ నౌ
ఉ.08.30 సింద్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505, శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347
బాలసుందరం (రూరల్) - 9440939873, కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325



గుడిపాల నికోలాకాంటీ

'తెలుగు అజంత భాష. ఇది (ఇటాలియన్ ఆఫ్‌ద ఈస్ట్) తూర్పు ప్రాంతాల్లో ఇటాలియన్ అంతటి గొప్పది..' తెలుగుభాష ఔనత్యాన్ని ఇంత ఘనంగా చాటిచెప్పిన నికోలాకాంటి ఒక విదేశీయుడు. ఈయన తెలుగు భాషపై అనేక ప్రయోగాలు చేశారు. ప్రస్తుతం గుడిపాల మండలానికి చెంది అర్జున్ అనే విద్యాధికుడు కూడా తెలుగు వెలుగును చాటేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇత గాడి స్వభాష తమిళమైనా.. మన అమ్మభాష అభివృద్ధి కోసం అహర్నిషలు శ్రమిస్తున్నాడు. అందుకే అతడు గుడిపాల నికోలాకాంటీగా గుర్తింపుపొందాడు.



పంబ వాయిస్తున్న అర్జున్



వీధినాటకంలో ద్రోణాచార్యుడి వేషంలో

SUNDAY SPECIAL

- తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న తమిళవాసి
- నటనలోనూ తనదైన ముద్రవేస్తున్న అర్జున్

గుడిపాల:

మండలంలోని అడవిచేను గ్రామానికి చెందిన చిన్నదొరై అర్జున్ విద్యాధికుడు. మండలంలో పలు ప్రైవేటు కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. తెలుగుభాషాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. మాతృభాష తమిళమైనా తెలుగుభాషపై అతని పట్టు అనితర సాధ్యం. ఎంకాం, ఎంఏ తెలుగు, తెలుగు పండిట్ ట్రైనింగ్‌లలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఈ యువకుడికి ప్రాచీన కళలంటే మక్కువ ఎక్కువ. తండ్రి చిన్నదొరైతో కలసి చిన్న నాటి నుంచే పంబై (పంబ), మృదంగం వంటి సంగీత పరికరాలను అలవోకగా వాయించడం నేర్చుకున్నాడు. దీంతో పాటు రాగయుక్తంగా పద్యాలను ఆలాపించడంలో దిట్టగా మారాడు. తెలుగు, తమిళ భాషల్లో మహాభారత గాధను వీధినాటకాలుగా ప్రదర్శిస్తూ అటు తమిళనాడు, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో నవరస నటనా దురంధరుడిగా పేరు గాంచారు. మహాభారత ఘట్టంలోని శ్రీకృష్ణుడు, విదురుడు, నారదుడు, ద్రోణాచార్యుల వారి పాత్రలను రసవత్తరంగా పోషించి వందలాది ప్రదర్శనలిచ్చారు. ఎన్నో బహుమతులు, ప్రశంసలు అందుకున్నారు. ఆంగికంతోబాటు ఆహార్యం, గంభీరగాత్రం అర్జున్ ప్రత్యేకతలుగా చెప్పవచ్చు. విద్యాధికుడన్న గర్వంలేకుండా గ్రామీణప్రాంతాలు, పట్టణాల్లో జరిగే జాతరల్లో, అమ్మవారి ఊరేగింపులు, వినాయక చవితి సంబరాల్లో రాత్రిళ్లు పంబ వాయిస్తూ ప్రాచీనకళకు జీవం పోస్తున్నాడు. వీధి నాటకాల్లో మృదంగం, తబలాలను వాయిస్తూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతినిధిగా నిలుస్తున్నారు. ప్రాచీన సంగీత పరికరాలను వాయించడం, మహాభారత నాటకాలను ఆడటం, ఉత్సవాల్లో పద్యప్రవచనంతో బాటు చిన్నదొరై అర్జున్ ఆధునికతకు కూడా పెద్దపీట వేస్తున్నారు. కవిసమ్మేళనాలలో కవితాగానం చేయడం, ఆధునిక డ్రామాలలో మోడ్రన్‌వేషాలు వేయడం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో బాటు కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్‌లను కండక్ట్ చేయడం వంటివి చేస్తున్నాడు. మాతృభాష తెలుగుకాకపోయినా తెలుగుభాష అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రాచీనహోదా తెలుగుభాషకు దక్కాలంటూ ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాతృభాష నేర్చుకొంటే తక్కిన భాషలు అలవోకగా వస్తాయని నిత్యం బోధించే అర్జున్ అభినందనీయుడే.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

చిత్తూరు అర్బన్: గాయత్రీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, బిస్కట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి నాగశైలజ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఇందుకోసమే జిల్లా న్యాయాధికార సంస్థ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డీఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవరుచుకోవాలని, చదువు పట్ల ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ బి.ఆర్.కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

గుడిపాలలో..

గుడిపాల: మండలంలోని మరకాలకుప్పం, డీబీపల్లె, తిమ్మాపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శనివారం ప్రేమలతా ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యుడు జేమ్సుటోని పుస్తకాలు, పలకలు, బాక్సులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు భానుప్రియ, రమణారెడ్డి, దయామణి పాల్గొన్నారు.

నవభారతం కోసం కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దీపశ్రీ

గుడిపాల: నవభారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ దీపశ్రీ అన్నారు. మండలంలోని వసంతాపురంలో శనివారం నవభారత సంకల్పసిద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవభారత ఉద్యమం పేరుతో కేంద్రప్రభుత్వం సంకల్పసిద్ధి ప్రతిజ్ఞను అమలుచేసిందన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లోని డ్వాక్రా మహిళలందరూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సర్పంచ్ రెడ్డప్ప, జెడ్పీటీసీ సుమతి, ఎంపీడీఓ మల్లికార్జున్, ఇఓఆర్‌డీ శివరాజన్, ఏపీఎం ప్రసాద్, వెలుగు సీసీ హేమచంద్రారెడ్డి, సంఘమిత్రలు పాల్గొన్నారు.

నేడు గణేష్ ఉత్సవ సమితి సమావేశం

చిత్తూరు అర్బన్: నగర గణేష్ ఉత్సవ సమితి సమావేశం ఆదివారం నిర్వహిస్తామని సమితి కన్వీనర్ రామభద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు శాంతా రఘురామ్ కల్యాణ మండపంలోని సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి నగరంలో గణేష్ విగ్రహాలు ప్రతిష్టించే మండప కమిటీ సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

కాస్త చూడండి

అడుగు తీసి అడుగు పెట్టలేం..!



బురదమయంగా మారిన రోడ్డు

చిత్తూరు మండలం పెరుమాళ్ల కండ్రిగ్ర గ్రామంలోని ఓ రోడ్డు వర్షానికి బురదమయంగా మారింది. ఆ రోడ్డు రాకపోకాలు సాగించే గ్రామస్తులు, విద్యార్థులు అడుగుతీసి అడుగు పెట్టలేని పరిస్థితి. పెరుమాళ్ల కండ్రిగ గ్రామానికి– దళిత వాడకు తారు రోడ్డు ఉన్నా.. వాహనచోదకుల స్పీడుకు స్థానికులు భయభ్రాంతులకు గురై ఈ రోడ్డునే ఆశ్రయిస్తారు. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని వారు కోరుతున్నారు.

– చిత్తూరు రూరల్

అటెన్షన్ ప్లీజ్



ట్రాన్స్‌ఫార్మర్ మార్చండి సారూ..



మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్

స్థానిక మురకంబట్టు వినాయక వీధిలోని ట్రాన్స్‌ఫార్మర్ తరచూ మరమ్మతులకు గురవుతోంది. ఈ కారణంగా నిత్యం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు వాపోతున్నారు. ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని వారు కోరుతున్నారు.

– చిత్తూరు రూరల్

చిత్తూరు | ఆదివారం | ఆగస్టు | 20 | 2017
సాక్షి

త్వరలోనే హెలీ టూరిజం



జయప్రకాష్

తిరుచానూరు: శ్రీవారి దర్శనానికి తిరుపతి నగరానికి వచ్చే భక్తులు, పర్యాటకులకు త్వరలోనే హెలీ టూరిజం అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ(ఏపీటీడీసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయప్రకాష్ తెలిపారు. శిల్పారామంలోని ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హెలీ టూరిజం కోసం ఇప్పటికే శ్రీనివాసం సముదాయం సమీపంలో స్థల పరిశీలన జరిగిందని, హెలిప్యాడ్ నిర్మించారని పేర్కొన్నారు. మరో వారంలోగా హెలీ టూరిజం అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన స్వదేశ్ దర్శన్ నిధులు దాదాపు రూ.230 కోట్లతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

నిబంధనలు దాటితే చర్యలు

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయగౌరి



సదస్సును ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయగౌరి

తిరుచానూరు: జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి(డీఎంహెచ్ఓ) డాక్టర్ విజయగౌరి తెలిపారు. తిరుచానూరు రోడ్డులోని ఓ ప్రైవేటు హోటల్‌లో శనివారం రాష్ట్ర రేడియాలజిస్టుల మూడో వార్షిక సదస్సు, వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించారు. రేడియాలజీలో అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని రేడియాలజిస్టులు అందిపుచ్చుకోవడానికి ఈ సదస్సు దోహదపడుతుందని తెలిపారు. కొన్ని స్కానింగ్ సెంటర్లు ఒక ప్రాంతంలో ప్రారంభించి కొన్నాళ్లకు మరో ప్రాంతానికి తరలించి స్కానింగ్ నిర్వహించడాన్ని గుర్తించామన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు వాటికి సంబంధించిన సర్టిఫికెట్లను కేంద్రం లోపల, బయట రోగులకు కనిపించేలా ఏర్పాటుచేయాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన స్టాల్స్‌ను జాతీయ కార్యదర్శి డాక్టర్ అమరనాథ్ ప్రారంభించారు. ఈ సదస్సులో రాష్ట్ర రేడియాలజి సంఘం అధ్యక్షులు డాక్టర్ కె.రాజారెడ్డి, కార్యదర్శులు డాక్టర్ శ్రీహరిరావు, డాక్టర్ కిషోర్‌కుమార్, కార్యనిర్వాహక చైర్‌పర్సన్ డాక్టర్ ఏ.వై.లక్ష్మి, 13 జిల్లాల రేడియాలజిస్టులు, విదేశీ రేడియాలజిస్టులు పాల్గొన్నారు.

భాష, సాహిత్యం జీఎన్‌రెడ్డి నేత్రాలు



జీఎన్‌రెడ్డి పీఠికలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కుసుమకుమారి తదితరులు

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూ మాజీ వీసీ, ప్రొఫెసర్ జీఎన్ రెడ్డి భాష, సాహిత్యం తన రెండు కళ్లలా చూశారని ఎస్కే యూనివర్సిటీ మాజీ వీసీ, ప్రొఫెసర్ పి.కుసుమకుమారి పేర్కొన్నారు. ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖలో ప్రొఫెసర్ జీఎన్ రెడ్డి పీఠికలు అనే పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖలో 1970–72 బ్యాచ్ విద్యార్థులు రూపొందించగా, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి సంపాదకత్వం వహించారు. కుసుమకుమారి మాట్లాడుతూ జీఎన్ రెడ్డి భాషాశాస్త్రానికి, సాహిత్యానికి ఆయన ప్రాధాన్యత ఇచ్చారని, ప్రోత్సహించారని కొనియాడారు. తెలుగు అధ్యయన శాఖకు ఆయన చేసిన కృషి వల్ల తామందరూ చక్కగా స్థిరపడ్డామన్నారు. తమ వ్యక్తిగత జీవితంలో కూడా ప్రొఫెసర్ జీఎన్ రెడ్డి అనేక విధాల ప్రోత్సహించారన్నారు. రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తమ బ్యాచ్‌లో 24 మంది విద్యార్థులు చదివామని, వారిలో 18 మంది కలసి ఈ పుస్తకాన్ని రూపొందించామని తెలిపారు. ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ వీసీ పీవీ అరుణాచలం పుస్తకంలోని కొన్ని వ్యాఖ్యాల గురించి వివరించారు. పీవీ సుబ్బారావు పుస్తకాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షులు మేడిపల్లి రవికుమార్, అధ్యాపకులు పేట శ్రీనివాసులురెడ్డి, జీఎన్ రెడ్డి భార్య సునీతమ్మ, ఇతర అధ్యాపకులు భూమన్, గల్లా చలపతి, మునిరత్నమ్మ, రాజేశ్వరి, మునిరత్నం, దామోదర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మా దేవుడు తిక్క శంకరయ్య



చిరిగిన ప్యాంటు, చొక్కాతో తిక్కశంకరయ్య

దేవుళ్లు ప్యాంటు, చొక్కా వేసుకుంటారా! ఇదేమి విచిత్రం అనుకుంటున్నారా, నిజమని నమ్మకపోతే మీరు బి.కొత్తకోట మండలంలోని శంకరాపురం రావాల్సిందే. ఎందుకంటే ప్యాంటు చొక్కా వేసుకున్న ఈ ప్రాంత ప్రజలపాలిట దేవుడిగా తిక్క శంకరయ్య వెలసి ఉన్నాడు. 1977లో ఈ ఆలయం వెలసింది. కర్ణాటక రాష్ట్రం, వైఎస్ఆర్, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు చెందినవారు స్వామి దర్శనానికి పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఈ ఆరాధ్య దైవం గురించి తెలుసుకుందాం..



శంకరాపురంలోని శంకరయ్య ఆలయం



శంకరయ్య విగ్రహం

బి.కొత్తకోట: తుర్పుగోదావరిజిల్లా ముమ్మిడివరానికి చెందిన శంకరయ్య కొంతకాలం హిమాలయాల్లో గడిపారు. తర్వాత దేశాటన చేస్తూ కర్నూలు, వైఎస్ఆర్, అనంతపురం జిల్లాల్లోనూ, చివరిరోజుల్లో బి.కొత్తకోట పరిసర ప్రాంతాల్లో గడిపారు. మతిస్థితిమితం తప్పినవాడిలా సంచరిస్తూ బి.కొత్తకోట దిగువ బస్టాండ్ ప్రాంతంలోని కుటుంబాలవారు పెట్టేది తింటూ ఇక్కడి పెద్ద చెరువులో స్నానం చేసేవారు. ఇలా గడుపుతూ స్థానికులతో భవిష్యత్తులో జరిగే కొన్ని సంఘటనలు, సమాజంలో చోటుచేసుకునే మార్పుల గురించి చెప్పేవారు. అవి అలాగే జరుగుతుండడంతో ప్రజలు ఆయనను పూజించేవారు. ఆయనను అవధూతగా భావించేవారు. 1977 ఆగస్టు 24న శంకరయ్య కన్నుమూశారు. బి.కొత్తకోటకు నాలుగు కిలోమీటర్ల దూరంలోని శంకరాపురంలో ఆయన పార్థివదేహాన్ని సమాధి చేశారు. ఆ సమాధిపైనే ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం తిక్కశంకరయ్య ఆలయంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ సమయంలో ఆలయానికి భక్తులు పోటెత్తేవారు. వేలసంఖ్యలో ప్రతి రోజూ భక్తులు ఆలయాన్ని సందర్శించేవారు. రుగ్మతలు ఉన్న వారు ఇక్కడికి వస్తే ఇట్టే తొలగిపోతాయని ప్రజల్లో బలంగా విశ్వాసం ఏర్పడింది. ఆలయం నిత్యం పూజలు, అన్నదానాలతో కిటికిటలాడేది. ఆలయానికి స్థానికులు, బి.కొత్తకోటకు చెందిన ప్రముఖులు భూములను విరాళంగా ఇచ్చారు. శంకరయ్య పేరుతో ట్రస్టు స్థాపించారు. ఇది ఇప్పటికీ కొనసాగుతోంది. బి.కొత్తకోటలో జూనియర్ కళాశాల స్థాపించాలనుకున్నప్పుడు గదుల నిర్మాణం, వసతుల కల్పనకు శంకరయ్య ట్రస్టు ద్వారా నిధులు సమకూర్చారు. దీంతో ఇక్కడే కళాశాల ప్రారంభించి తర్వాత బి.కొత్తకోట తరలించారు. ట్రస్టు ద్వారా ఎన్నో సామాజిక, సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

ప్యాంటు చొక్కాతోనే...

దేవుడిగా మారిన శంకరయ్య కోసం నిర్మించిన ఆలయంలో ఆయన విగ్రహాన్ని ప్యాంటు, చొక్కా ఉండేలా ప్రతిష్ఠించారు. ఆలయంపై మధ్య భాగంలో విగ్రహం ఇలాగే ఉంటుంది. పైన ఇతర దేవుళ్ల విగ్రహాలు కనిపిస్తాయి. ఈ ఆలయంలోని కల్యాణ మండపంలో వివాహాల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు ఉన్నాయి. ఇక్కడ వందల సంఖ్యలో పెళ్లిళ్లు జరిగాయి. పెళ్లిమండపం వెనుక చిరిగిన ప్యాంటు, చొక్కా ధరించిన తిక్క శంకరయ్య చిత్రపటం ఉంటుంది.

నేటి నుంచి శంకరయ్య ఆరాధనోత్సవాలు

శంకరాపురంలో శంకరయ్యస్వామి ఆరాధనోత్సవాలు ఆదివారం ప్రారంభం కానున్నాయి. ఏటా వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవాలు నాలుగు రోజులు సాగుతాయి. తొలిరోజు కలశ స్థాపన, గణపతి హోమం, నవగ్రహ శాంతి, భజనలు ఉంటాయి. తర్వాత రుద్రాభిషేకాలు, సహస్ర నామార్చాన, వరుణ యాగం, పూర్ణాహుతి, మహామంగళ హారతి, అన్నదానం కార్యక్రమాలు ఉంటాయి.

కరువు రహిత నియోజకవర్గంగా కుప్పం



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

రేణిగుంట: సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ప్రాథమిక, వ్యవసాయ సంబంధ రంగాల అభివృద్ధిపై దృష్టిపెట్టి ప్రతి కుటుంబానికి నెలకు రూ.10 వేలు సుస్థిర ఆదాయాన్ని కల్పించి కరువు రహిత నియోజకవర్గంగా మార్చాలని కలెక్టర్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. రేణిగుంట తహసీల్దార్ కార్యాలయంలో ఆయన శనివారం కుప్పం నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని ఇంజినీరింగ్, సివిల్ పనులను ఈ ఏడాది డిసెంబర్‌కల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. రూ.70కోట్లతో తారురోడ్ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. గాంధీ జయంతినాటికల్లా కుప్పంలోని ప్యాలెస్ రోడ్డును ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. పంటసంజీవని కుంటలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కుప్పంలో 2,623 హెక్టార్లలో పండ్లతోటల పెంపకం లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. 75 శాతం సబ్సిడీతో అందిస్తున్న గ్రీన్‌హౌస్‌ను ఔత్సాహిక రైతులకు వివరించి సద్వినియోగం చేసుకునేలా ప్రేరణ తీసుకురావాలన్నారు. గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద నిర్మాణంలో ఉన్న 1,951 ఇళ్లను వేగంగా పూర్తిచేయాలన్నారు. గ్రామాల్లో చెత్త నుంచి వర్మీకంపోస్టు ఎరువు తయారీ, జీరో వేస్ట్ పథకానికి 'బృందావనం'గా నామకరణం చేసి పైలెట్ ప్రాజెక్టు కింద కుప్పంలో ఉన్న 89 గ్రామ పంచాయతీలను బృందావనాలుగా తీర్చిదిద్దాలన్నారు.

జిల్లాలో హౌసింగ్ పనులు వేగవంతం చేయకుంటే ఇంటికే..

హౌసింగ్‌ల నిర్దేశిత లక్ష్యాలను చేరుకోని మండలాల హౌసింగ్ అధికారులపై వేటు తప్పదని కలెక్టర్ హెచ్చరించారు. మొత్తం 34,694 ఇళ్లు మంజూరైతే ఇప్పటివరకు 12,500ఇళ్ల నిర్మాణాలను మాత్రమే మొదలు పెట్టడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారానికల్లా జిల్లాలో 1,100 ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయకుంటే బాధ్యులను ఇంటికి పంపుతానని హెచ్చరించారు. అలాగే 134 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్ల వేతనాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు. మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి, ట్రైనీ కలెక్టర్ కీర్తి పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛరైల్వే

తిరుపతి అర్బన్: రైల్వేలో అన్ని విభాగాల్లోని అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛరైల్వే సాధన వీలవుతుందని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్(జనరల్ సెక్షన్) ఎస్కే అగర్వాల్ తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి నిర్వహిస్తున్న స్వచ్ఛరైల్వే పక్షోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శనివారం తిరుపతి రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ప్లాట్‌ఫారాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన రైల్వే ట్రాక్‌లపై ఉన్న వ్యర్థాలను నీటి పైపులతో శుభ్రం చేశారు. ప్లాట్‌ఫారాలపై సఫాయివాలాలతో కలసి చెత్తను తొలగించారు. కమర్షియల్ విభాగానికి చెందిన వ్యాపార సముదాయాలు, వెయిటింగ్ హాళ్లు పరిశీలించారు. నిర్ణీత ధరలకంటే అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేయాలని ఆదేశించారు. వెయిటింగ్ హాళ్లలో ఏ కేటగిరీకి చెందిన వారు ఉండాలో వారే విధిగా విశ్రాంతి తీసుకునేలా ప్రయాణికుల్లో చైతన్యం కల్పించాలన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

రైల్వే ప్లాట్‌ఫారాలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, వెయిటింగ్ హాళ్లు, వివిధ కార్యాలయాల్లో చేపట్టే పారిశుద్ధ్య(క్లీనింగ్) పనుల తర్వాత మంచి సువాసనలు ఉండేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని అగర్వాల్ చెప్పారు. మొదటి ప్లాట్‌ఫాంపై వీల్ ఆన్ క్లీనింగ్ మిషన్ ద్వారా శుభ్రం చేసిన తర్వాత దుర్వాసన రావడంతో ఆయన ఈ విధంగా సూచించారు. రైల్వేస్టేషన్ లోపల, వెలుపల ఆధ్యాత్మిక చింతన ఉట్టిపడేలా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్లాట్‌ఫారాలపైకి వచ్చి వెళ్లే ప్రతి రైలు నంబరు, ఆ రైలు ఎక్కడికి వెళ్తుంది, ఎక్కడి నుంచి వస్తోందనే విషయాలను రైల్వే సిగ్నలింగ్ అండ్ టెలికం విభాగం సహకారంతో నిరంతరం ప్రయాణికులకు తెలిసేలా డిస్ ప్లే, అనౌన్స్‌మెంట్లు చేయాలన్నారు. సీనియర్ లైజన్ ఆఫీసర్ కుప్పాల సత్యనారాయణ, స్టేషన్ మేనేజర్ ఎం.సుబోధ్‌మిత్ర, సీఆర్ఐ ఏలియా, ఎలక్ట్రికల్ జేఈ రామ్మోహన్, డీఈ చొక్కలింగం, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఎస్ ఎస్ మీనా, ఆర్‌పీఎఫ్ ఎస్ఐలు శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వరులు పాల్గొన్నారు.



రైల్వేట్రాక్‌పై వ్యర్థాలను తొలగిస్తున్న చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ అగర్వాల్


ఏపుగా పెరిగిన వంగ తోట

నకిలీలలు

- 3 నెలలు అవుతున్నా దిగుబడి లేని వంగ
- నాసి రకం విత్తనాలని రైతుల ఆరోపణ
- లబోదిబోమంటున్న కర్షకులు

మట్టినే నమ్ముకుని బతికే పుడమి పుత్రులు వారు.. దుక్కి దున్నారు.. నర్సరీ నుంచి వంగ నారు తెచ్చి నాటారు.. సకాలంలో ఎరువులు వేశారు. మందులు చల్లారు. పంట ఏపుగా పెరిగింది.. అయినా కాపు శూన్యం. ఫలితం అప్పులు.. తిప్పలు. నకిలీ నార్లతో మోసపోయామని వంగ రైతుల రోదనలు.



ప్రభుత్వం ఆదుకోవాలి

వంకాయ పంట సాగు చేసి నకిలీ విత్తనాలతో తీవ్రంగా నష్టపోతున్నాం. రూ80వేలు ఖర్చు చేసి రెండు ఎకరాలు పంట సాగు చేశా. అయితే పంట దిగుబడి రాలేదు. ప్రతి సంవత్సరం లాగే లాభాలు వస్తాయని పంట సాగు చేస్తే ఒక రూపాయి కూడ ఆదాయం రాలేదు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంట సాగు చేసిన లాభం లేదు. పంట సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలి. ప్రభుత్వం వంగ రైతులను ఆదుకోవాలి. **- గురుస్వామి, రైతు**

రొంపిచెర్ల:

మండలంలో వంగ పంట సాగు చేసిన రైతులు కుంగిపోతున్నారు. నకిలీ విత్తనాలు, నాసి రకం నారుతో తాము మోసపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని బండమీద కురవపల్లెకు చెందిన గురుస్వామి రెండు ఎకరాల్లో వంగ సాగు చేశారు. మదనపల్లె సమీపంలోని అంగళ్లలో ఉన్న నర్సరీలో 15 వేల ధ్రువ రకం వంగ మొక్కలు ఒక్కొక్కటి రూ1.30 వంతున కొనుగోలు చేసి, తెచ్చినాటారు. పంట సాగు చేసి మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి పూత కూడా రావడం లేదని రైతు గురుస్వామి విలపించారు. వంగ చెట్లు ఏపుగా పెరిగి పోతున్నాయని, కాయలు కాయలేదని తెలిపారు. పూత వచ్చేందుకు ఐదుసార్లు మందు పిచికారి చేసిన లాభం లేదరు. పంట సాగుకు సుమారు రూ.80 వేలు ఖర్చు చేశామని తెలిపారు. అలాగే పెద్దమల్లెల గ్రామ పంచాయతీలోని నడింపల్లెకు చెందిన మల్లికార్జున 60 కుంటల వ్యవసాయ భూమిని 6 నెలలకు రూ18.500 వంతున లీజుకు తీసుకుని వంగ పంటను సాగు చేశారు. మదనపల్లెలో డిస్కో రకం వంగ విత్తనాలను తెచ్చి, నారు పోసి పంటను సాగు చేశారు. పంట సాగు చేసి 100 రోజులు అవుతున్నా ఇంత వరకు పూత కూడ రాలేదని ఆయన తెలిపారు. వంగ మొక్కలు పూత వచ్చేందుకు తొమ్మిది సార్లు మందు పిచికారి చేశామని తెలిపారు. అయిన లాభం లేదని వాపోయారు. తనకు 10 ఏళ్లుగా పంట సాగుపై అనుభవం ఉన్న లాభం లేక పోయిందని విలపించారు. పంట సాగుకు రూ90 వేలు ఖర్చు చేశానని తెలిపారు. వంగ పంట పూత దశలో రోగం రావడంతో పూత మొత్తం రాలి పోతుందని తెలిపారు. మండలంలో పల్లు గ్రామాల్లో ఈ సమస్య ఉందని రైతులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోని పంట సాగులో నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

ఇంటిని అపరిశుభ్రం చేస్తోందని మేనత్తను హతమార్చాడు


మృతి చెందిన పాపమ్మ


చిన్నారెడ్డి (ఫైల్‌ఫొటో)

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
$156 + ? + 26 = 252$
$? = 70$ ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
$? = 15811 \cong 15810$ ***Ans: a***

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
$\therefore ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
$8 \times 86 = ? + 181$
$688 = 181 + ?$
$? = 507 \cong 505$ ***Ans: b***

6. In April:
$= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal. ***Ans: d***

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
= 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required % $= \frac{180 - 160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250 ***Ans: c***


12. Req.% $= \frac{350 - 100}{100} \times 100 = 250\%$ ***Ans: b***

13. Req.% $= \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$
$\cong 32\%$ ***Ans: a***

14. Required average
$= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$
$= \frac{1800}{6} = 300$ ***Ans: e***

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 ***Ans: d***


17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***

21.



Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels $2 \times 40 = 80$ km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m. ***Ans: c***

దారి చూపండి




ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

నాన్నా చెప్పవా?


సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

మీకు తెలుసా?


ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి






గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి



వేడుకగా వసంతోత్సవం


ధ్వజావరోహణ పూజల్లో ఈఓ, ట్రస్టుబోర్డు చైర్మన్


వసంతోత్సవంలో హైకోర్టు న్యాయమూర్తి భట్ దంపతులు

శ్రీకాళహస్తి : ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు. తొలుత ఆలయంలోని చెంగల్‌రాయస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు విబూది, పంచామృతాభిషేకాలు చేశారు. ట్రస్టు బోర్డు చైర్మన్ పోతుగుంట గురవయ్యనాయుడు, సభ్యులు, ఈఓ భ్రమరాంబ, పలువురు అధికారులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆదివారం పల్లకీ సేవతో ఉత్సవాలు ముగియనున్నాయి.

కొండపై శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం

దేవస్థానం అనుబంధమైన కుమారస్వామి కొండపై ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ధ్వజావరోహణం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ నెల 10వ తేదీన ఉత్సవాలు ప్రారంభమైన విషయం తెలిసిందే.

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎస్వీ భట్ కుటుంబసభ్యులతో విచ్చేశారు. ఆలయ ఈఓ భ్రమరాంబ స్వాగతం పలికి స్వామి,అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఆలయాధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే ఆలయంలో జరుగుతున్న చెంగల్‌రాయస్వామి వసంతోత్సవంలో న్యాయమూర్తి దంపతులు పాల్గొన్నారు. న్యాయమూర్తి వెంట స్థానిక కోర్టు న్యాయమూర్తులు సంధ్య, శ్రీకాంత్ తదితరులున్నారు.


ఉత్సవమూర్తులకు అభిషేకం

హార్సిలీహిల్స్‌లో భారీ వర్షం


కమ్ముకున్న మంచు

బి.కొత్తకోట: మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాధారణంగా ఈ సమయంలో భారీవర్షాలతో కొండపై చల్లటి గాలులు, ఆహ్లాదకరమైన వాతావరణంతో చలి విపరీతంగా పెరుగుతుంది. వర్షాభావ పరిస్థితులతో కొండపై చలి, చల్లటి వాతావరణమే లేదు. ఇటీవలి కాలంలో ఎన్నడూలేని విధంగా వర్షం కురిసింది. దీంతో మేఘాలు కొండపై దోబూచులాడాయి. పర్యాటకులు మేఘాల్లో తేలిపోతున్న అనుభూతికి లోనయ్యా రు. కాగా బి.కొత్తకోటలో కొద్దిపాటి వర్షం కురిసింది. ఈ వర్షం వేరుశనగ పంటకు కొంత ప్రయోజనం చేకూర్చుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీవారి దర్శనానికి 14 గంటలు



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. సాయంత్రం 6 గంటల వరకు మొత్తం 59,199 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి సర్వదర్శనం భక్తులు 31 కంపార్ట్‌మెంట్లు నిండి, వెలుపల క్యూ కట్టారు. వీరికి 14 గంటల తర్వాత స్వామివారి దర్శనం లభించనుంది. కాలిబాట , రూ.300 టికెట్ల భక్తులకు మూడు గంటల్లోనే స్వామి దర్శనం లభిస్తోంది. రద్దీ కారణంగా గదులు ఖాళీలేవు. హుండీ కానుకలు రూ.2.48 కోట్లు లభించాయి. –సాక్షి, తిరుమల


సర్పంతో కోఢీ

బైరెడ్డిపల్లె: పామును చూసి జనం పరుగులు తీస్తుండగా ఓ కోడి దాన్ని వెంటాడిన సంఘటన మండలంలోని వెంగంవారిపల్లెలో శని వారం ఉదయం చోటుచేసుకుంది. నాగుపాము వెనక్కి తిరిగి బుస్...బుస్ మంటూ కోడిపైకి ఎగిరినా, దాని తలను పట్టేందుకు ప్రయత్నించింది. ఇలా కొద్దిసేపు రెండూ తలపడ్డాయి. ఈ సంఘటనను దూరం నుంచి ప్రజలు ఆసక్తిగా చూస్తూ సెల్‌ఫోన్‌లలో బంధించారు. జనసందోహం ఎక్కువ కావడంతో నాగుపాము రాతిబండల్లోకి వెళ్లి పోయింది.





శ్రీవిద్యానికేతన్ సూపర్ క్యాంపస్


సభలో మాట్లాడుతున్న టీటీడీ ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్

- కళాశాలలో క్రమశిక్షణ భేష్
- ర్యాగింగ్ జోలికి వెళ్లొద్దు
- క్రీడల్లోనూ రాణించాలి
- టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్
- ఉల్లసంగా...ఉత్సాహంగా శ్రీవిద్యానికేతన్‌లో ఫ్రెషర్స్‌డే వేడుకలు

తిరుపతి రూరల్: క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థలు దేశానికే తలమానికమని టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ కొనియాడారు. శ్రీవిద్యానికేతన్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలో ఉల్లాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈఓ మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత, నిపుణులైన అధ్యాపకులతో కూడిన శ్రీవిద్యానికేతన్ కళాశాల సూపర్ క్యాంపస్ అన్నారు. ఇలాంటి వాతావరణంలో బాగా చదువుకోవచ్చని తెలిపారు. కొత్తగా కళాశాలలో చేరిన వారు వందశాతం క్లాసులకు వెళ్లి ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. చదువులకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్యాంపస్ సెలక్షన్స్‌లో అత్యధిక మంది సెలెక్ట్ కావడం అభినందనీయమన్నారు. ర్యాంగింగ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ మంచు మోహన్‌బాబు మాట్లాడుతూ మానవీయ విలువలతో కూడిన చదువును అందించడమే శ్రీవిద్యానికేతన్ లక్ష్యమని పేర్కొన్నారు.

కేక పుట్టించిన ఆట,పాట

ఫ్రెషర్స్‌డే సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆట, పాటలతో విద్యార్థులు అలరించారు. అంతకుముందు కొత్త విద్యార్థులకు ఉపాధ్యాయులను పరిచయం చేశారు. టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌ను మోహన్‌బాబు, సీఈఓ మంచు విష్ణు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గోపాల్‌రావు, ప్రిన్సిపల్ కృష్ణమాచారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బంగారు తిరుచ్చిపై ఊరేగుతున్న ఉత్సవర్లు

కల్యాణ వైభోగమే..

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామస్వామి ఆలయంలో శనివారం శ్రీసీతారాముల కల్యాణోత్సవం వైభవంగా సాగింది. శ్రీరామచంద్రమూర్తి జన్మించిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రతి నెలా కల్యాణం నిర్వహిస్తారు. అందులో భాగంగా ఉదయం శ్రీసీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామి ఉత్సవర్లను పట్టుపీతాంబరాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. ఉదయం 11 గంటలకు కల్యాణోత్సవ ఘట్టం ప్రారంభమైంది. అర్చకులు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న గృహస్తులకు ఉత్తరీయం, రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేశారు. సాయంత్రం 5.30 గంటలకు ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. అక్కడి నుంచి శ్రీరామచంద్ర పుష్కరిణికి వేంచేపుచేసి ఊంజల్ సేవ నిర్వహించారు. టీటీడీ స్థానిక డెప్యూటీ ఈవో మునిలక్ష్మి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషారెడ్డి పాల్గొన్నారు.

సాక్షి తిరుపతి సిటీ

www.sakshi.com ఆదివారం 20-8-2017



మహతిలో ఆకట్టుకున్న కళాకారుల నృత్య ప్రదర్శన

IVలో

స్కేటింగ్‌లో అందరి అంచనాలనూ తలకిందులు చేస్తూ చిరుతలా దూసుకుపోతున్నాడీ బుడతడు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్నాడు. చదివేది ఆరో తరగతి అయినా ఇప్పటికే దేశవిదేశాల్లో అనేక పతకాలు సాధించి అబ్బురపరిచాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం తహతహలాడుతున్నాడు. ఒలింపిక్‌లో పతకం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు..తిరుపతిలోని చెన్నారెడ్డి కాలనీకి చెందిన దేవీశ్రీ ప్రసాద్.



స్కేటింగ్ చిరుత

- లింబో స్కేటింగ్‌లో రాణిస్తున్న 11 ఏళ్ల బాలుడు
- 82 వరల్డ్ రికార్డులను బద్ధలుకొట్టిన దేవీశ్రీప్రసాద్
- 31న గుంటూరులో గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం ప్రదర్శన
- ఇప్పటికే లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో చోటు
- ఒలింపిక్‌లో పాల్గొనేందుకు శిక్షణకు ఎంపిక

తిరుపతి సిటీ: స్కేటింగ్‌లో చిచ్చరపిడుగు దేవీశ్రీప్రసాద్. 2007 జూలై 7 జన్మించిన ఇతను తిరుపతిలోని స్విలర్ బెల్స్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. లింబో స్కేటింగ్‌లో 82 వరల్డ్ రికార్డులు సొంతం చేసుకున్నాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం పొందేందుకు ఈనెల 31న గుంటూరులో జరగబోయే ప్రదర్శనకు కఠోరంగా శ్రమిస్తున్నాడు. ఈ బాలుడు శిక్షణ పొందడానికి నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉండడానికి గది, భోజన వసతిని కల్పించారు. స్కేటింగ్‌తోపాటు ఆర్చరీలోనూ ప్రావీణ్యం సాధిస్తున్నాడు. ఇతని ప్రతిభను బార్‌క్రాఫ్ట్ టీవీ ద్వారా గుర్తించిన వరల్డ్ గిన్నిస్ రికార్డు న్యాయనిపుణులు వరల్డ్ గిన్నిస్ రికార్డు నమోదు కోసం చెల్లించయాల్సిన ఫీజులో వెయ్యి ఫౌండ్లు రాయితీ కల్పించారు. ప్రస్తుతానికి ఒక్కో ఈవెంట్‌కు 6,500 ఫౌండ్స్

▸ మిగతా IIలో

బార్లకింద ఫార్వర్డ్ లింబో స్కేటింగ్ చేస్తున్న దేవీశ్రీప్రసాద్



దేవీశ్రీప్రసాద్‌కు డాక్టరేట్ ప్రదానం

లింబో స్కేటింగ్‌లో దేవీశ్రీప్రసాద్ ప్రతిభను గుర్తించిన అమెరికాలోని హనరీస్ ఫ్రమ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హయ్యర్ మార్షల్ ఆర్ట్స్ ఎడ్యుకేషన్ వారు 2015 అక్టోబర్ 20న డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

జడివాన



తిరుమలలో శనివారం రాత్రి నుంచి జడివాన పట్టుకుంది. దుకాణాలు మూతపడ్డాయి. భక్తులు ఇబ్బందులు ఎదుర్కోవడం కనిపించింది.

- సాక్షి, తిరుమల

స్వచ్ఛమైన సేవలందించండి

- టీటీడీ సీవీఎస్‌వో ఆర్‌కే రవికృష్ణ
- కల్యాణకట్టలోనూ అత్యాధునిక సీసీ కెమెరాలు


సాక్షి, తిరుమల: తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు స్వచ్ఛమైన సేవలందిస్తూ వారి మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించాలని టీటీడీ సీవీఎస్‌వో ఆకే.రవికృష్ణ అన్నారు. శనివారం స్థానిక ఆస్థాన మండపంలో కల్యాణకట్టలో విధులు నిర్వహిస్తున్న క్షురకులకు పునఃశ్చరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తిరుమలలో స్వామివారికి భక్తులు తలనీలాలు సమర్పించడం అనే ఆచారం అనాదిగా వస్తోందన్నారు. క్షురకుల సేవలు పొందిన అనంతరమే భక్తులు స్వామివారిని దర్శిస్తున్నారన్నారు. ఇంత గొప్ప వృత్తి ధర్మాన్ని అనుసరిస్తున్న క్షురకులు భక్తుల మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కళ్యాణకట్టలో విధులు నిర్వహించే సిబ్బంది మరింత పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. తిరుమలలో అన్ని ప్రాంతాలతోపాటు కళ్యాణకట్టలో కూడా మరింత ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక పరికరాలు, సీసీటీవీలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. వీఎస్‌వో రవీంద్రారెడ్డి మాట్లాడుతూ యాత్రికులు ఎక్కడా ఇబ్బంది పడకుండా కల్యాణకట్ట

▸ మిగతా IIలో



క్షురకులకు సూచనలు చేస్తున్న ఆర్‌కే రవికృష్ణ

తిరుచానూరు
(శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం)



సోమవారం: ఉదయం 7 గంటలకు అష్టదళపాద పద్మారాధన సేవ. **టికెట్టు:** ఒకరికి రూ. 300. లడ్డు, వడ ఇస్తారు.

బుధవారం: ప్రతినెలా మొదటి బుధవారం ఉదయం 7గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.2 వేలు. వీరికి లడ్డు, వడతోపాటు ఉత్తరీయం, జాకెట్ పీస్ ఇస్తారు.

గురువారం: ఉదయం 7.30 గంటలకు తిరుప్పావడ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.600. వీరికి లడ్డు, వడ, దోశ, అప్పం, జిలేబి, మురుకు ప్రసాదంగా ఇస్తారు.

శుక్రవారం: ఉదయం 5.30 గంటలకు అమ్మవారి మూలమూర్తికి అభిషేకం జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.400. లడ్డు ఇస్తారు.

వస్త్రాలంకరణ సేవ

ప్రతి శుక్రవారమూ తెల్లవారుజాము ఉదయం 5.30 గంటలకు జరిగే అభిషేకంలోనే వస్త్రాలంకరణ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఇద్దరికి రూ.10వేలు. వీరికి లడ్డు, వడ, ఉత్తరీయం, జాకెట్‌ను బహుమతిగా ఇస్తారు.

లక్ష్మీపూజ

ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు లక్ష్మీపూజ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.116. జాకెట్ పీస్ ఇస్తారు.

సహస్రదీపాలంకరణ సేవ

ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ఆస్థాన మండపంలో జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.516

శనివారం : ఉదయం 7 గంటలకు సామవేద పుష్పాంజలి సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.300. ప్రసాదంగా లడ్డు, వడ ఇస్తారు.

కల్యాణోత్సవం

ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.500. వీరికి ఉత్తరీయం, జాకెట్ పీస్, లడ్డు, వడ బహుమానంగా ఇస్తారు.

కుంకుమార్చన సేవ

ప్రతిరోజూ (రద్దీ సమయంలో మినహాయిస్తే) ఈసేవ జరుగుతుంది. **టికెట్టు:**ఇద్దరికి రూ.200. వీరికి రెండు లడ్డూలు ఇస్తారు.

ఊంజల్ సేవ

శుక్రవారం మినహా రోజూ సాయంత్రం 5 గంటలకు ఊంజల్ సేవ జరుగుతుంది. రూ.116 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

సుప్రభాత సేవ

ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు, శుక్రవారం తెల్లవారుజాము 3.30 గంటలకు ఈ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

ఏకాంత సేవ

ప్రతి రోజూ రాత్రి 8.45 గంటలు, శుక్రవారం రాత్రి 9.15 గంటలకు ఏకాంత సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

సహస్రనామ, నిత్యార్చన సేవ

ప్రతి రోజూ ఉదయం 5.20 గంటలకు, శుక్రవారం 4 గంటలకు సహస్రనామ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25 ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు, శుక్రవారం 4.30 గంటలకు నిత్యార్చన సేవ జరుగుతుంది. రూ.25 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

స్కేటింగ్ చిరుత

▶ Iవ పేజీ తరువాయి

చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన నాలుగు ఈవెంట్లకు రాయితీ పోను16వేల ఫౌండ్స్ చెల్లించారు. ఈ బాలుడు ఐదేళ్ల వయస్సునుంచే స్కేటింగ్‌లో రాణిస్తుండడం గమనార్హం.

ఒలిపిక్ మెడల్ సాధించడమే లక్ష్యం

నా కుమారుడు దేవీశ్రీప్రసాద్ ఒలింపిక్ మెడలిస్ట్‌గా చూడాలని ఉంది. అదే నా జీవిత ఆశయం. చిన్నప్పటి నుంచి స్కేటింగ్‌లో ఆరుగంటల పాటు శిక్షణ పొందుతున్నాడు.

-లోకనాథం, దేవీశ్రీప్రసాద్ తండ్రి



శాప్ ప్రన్సిపల్‌సెక్రటరీ ఎల్‌వీ సుబ్రమణ్యంతో దేవీశ్రీప్రసాద్, తల్లిదండ్రులు

జయవిజయాలు

- 2012లో ఉత్తరాఖాండ్‌లో జరిగిన అఖిల భారత రోలార్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీలో రింగ్‌రేస్–2లో బంగారు పతకం, రేస్ –1లో రజితం సాధించాడు. 2013లో ఔరంగాబాద్‌లో జరిగిన చత్రపతి శివాజీ మహరాజ్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ ఇన్‌లైన్ రింగ్ రేస్ –1లో బంగారు, రేస్ –2లో రజతం, రిలేలో రజత పతకం సాధించాడు.
- ఉత్తరప్రదేశ్ మేరఠ్‌లో జరిగిన 15వ అఖిలభారత స్కేటింగ్ ఓపెన్ చాంపియన్ షిప్‌లో మూడు బంగారు పతకాలు సాధించాడు. లింబో స్కేటింగ్‌లో రజతపతకం సాధించాడు.
- బెల్గామ్‌లో జరిగిన సీబీఎస్‌ఈ సౌత్‌జోన్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో 500, 2వేల మీటర్ల స్పీడ్‌లో రజత పతకాలతో పాటు జాతీయ పోటీలకు అర్హత సాధించారు. మహరాష్ట్రలో జరిగిన మొదటి అంతర్జాతీయ రోలార్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలో రింగ్‌రేస్ 1, 2, 3లో బంగారు, రిలే రేస్‌లో బంగారు పతకాలు సాధించాడు. ఆన్‌లైన్ స్కేటింగ్ ఓవరాల్ చాంపియన్ సాధించాడు.
- 2014లో బెల్గామ్‌లో జరిగిన ఆరో అంతర్జాతీయ ట్రాక్ స్పీడ్ రోలార్ స్కేటింగ్‌లో 500, వెయ్యి మీటర్ల రింగ్ రేస్‌లో ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచాడు. అదే ఏడాది జూలై నెలలో కర్ణాటకలోని కైగా రోలారే స్కేటింగ్ క్లబ్ నిర్వహించిన నాన్‌స్టాప్ లింబో స్కేటింగ్‌లో ఆరు గంటలకు పైగా స్కేటింగ్ చేసి రికార్డు సృష్టించాడు. అదే ఏడాది సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన సీబీఎస్‌ఈ సౌత్‌జోన్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ 2వేల మీటర్లలో బంగారు పతకం, 300 మీటర్ల వేగంలో ద్వితీయ స్థానంలో నిలిచాడు.
- 2015 ఎస్వీయూనివర్సిటీలో జరిగిన లింబో స్కేటింగ్ 50 వెహికల్స్ కింద 19.27 సెకండ్లలో వెళ్లి రికార్డు సృష్టించాడు. 26 వెహికల్స్ కింద బ్యాక్ లింబో స్కేటింగ్‌లో 27 సెకండ్లలో అధికమించారు. 113 బార్స్ కింద హైట్ 8.25 ఇంచ్‌లు 102.47 మీటర్ల దూరాన్ని 22 సెకండ్లలో బ్యాక్‌వర్డ్ లింబో స్కేటింగ్ చేసి రికార్డు సృష్టించాడు.

వరల్డ్ రికార్డుల్లో చోటు

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, లిమ్కాబుక్ ఆప్ రికార్డు, వరల్డ్ అమేజింగ్ రికార్డు, వరల్డ్ రికార్డ్స్ ఇండియా, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, సూపర్ కిడ్స్ రికార్డు, భరత్ బుక్‌ఆఫ్ వరల్డ్ రికార్డు, ఆంధ్రాబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, హైరేంజ్ బుక్‌ఆఫ్ రికార్డు, యూనివర్సల్ రికార్డు ఫోరమ్, స్టార్ వరల్డ్ రికార్డ్స్, ఆర్‌హెచ్‌ఆర్ ఆఫ్ యూకె, అసిస్ట్‌స్ వరల్డ్ రికార్డ్స్, ఇన్‌క్రీడబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, బుక్ ఆఫ్ స్టేట్ రికార్డ్స్, బుక్ ఆఫ్ లిటిల్ రికార్డ్స్, గోల్డెన్ బుక్ ఆప్ వరల్డ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ అవార్డు చిల్డ్ ఆఫ్ రికార్డుల్లో చోటు సంపాదించాడు. 2016 నవంబర్‌లో జరిగిన లింబో స్కేటింగ్‌లో 53 కార్ల కింద, 113 బార్లు కింద 8.25 ఇంచెస్‌ల ఎత్తు, 100.40 మీటర్ల దూరాన్ని అధికమించాడు.

31న వరల్డ్ గిన్నిస్ రికార్డు కోసం ప్రదర్శన

లండన్‌కు చెందిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో ఈనెల 31న గుంటూరు సమీపంలోని ఒక ప్రైవేటు స్థలంలో జరగబోయే లింబో స్కేటింగ్ బ్యాక్‌వర్డ్, ఫార్వర్డ్ ప్రదర్శనల్లో దేవీశ్రీప్రసాద్ పాల్గొననున్నట్లు సమాచారం. 36 కార్ల కింద ఫార్వర్డ్ లింబో స్కేటింగ్ ఈవెంట్, బ్యాక్‌వర్డ్ లింబో స్కేటింగ్ చేయనున్నారు. దాంతో పాటు 145 మీటర్ల పొడవున ఫార్వర్డ్ లింబో స్కేటింగ్ చేయడంతో పాటు అదే దూరాన్ని బ్యాక్‌వర్డ్ లింబో స్కేటింగ్ చేయనున్నాడు.

ప్రభుత్వ సాయం రూ.16.9 లక్షలు

దేవీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.16.9 లక్షల ఆర్థికసాయం అందజేసింది. రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం రూ.10 లక్షలతో లింబో స్కేటింగ్ చేసేందుకు ట్రాప్ నిర్మిస్తున్నారు.

స్వచ్ఛమైన సేవలందించండి

▶ Iవ పేజీ తరువాయి

సిబ్బంది సేవలందిచాలన్నారు. రానున్న బ్రహ్మోత్సవాల్లో భక్తకోటికి విశేషసేవలను పారదర్శకంగా అందించాలని ఆయన అన్నారు. అనంతరం కల్యాణకట్ట సిబ్బందితో భక్తులకు పారదర్శకంగా సేవలందించే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో కల్యాణకట్ట ఉపకార్యనిర్వహణాధికారి వెంకటయ్య, ఏవీఎస్‌వోలు చిరంజీవి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దళారులను పట్టించిన సిబ్బందికి ప్రశంస

విధి నిర్వహణలో భాగంగా లడ్డూ దళారిని పట్టిన విజిలెన్స్ గార్డు గోవిందరాజులు, మరో దర్శన దళారిని పట్టించిన కమాండ్ కంట్రోల్ ఉద్యోగి శేఖర్‌ను సీవీఎస్‌వో ఆకే.రవికృష్ణ ప్రశంసించారు.

శ్రీవారికి రూ.21 లక్షల విరాళం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారికి శనివారం రూ.21 లక్షలు విరాళంగా అందింది. ఇందులో బర్డ్‌కు రూ.10 లక్షలు, సర్వశ్రేయ ట్రస్టుకు రూ.10 లక్షలు, విద్యాదానం కోసం రూ.లక్ష అందింది. భక్తులు దాతల విభాగంలో డీడీలు అందజేశారు.

అలరించిన వాయిద్య కచేరి



సాక్షి, తిరుమల: తిరుమల నాదనీరాజనం వేదికపై శనివారం వాయిద్యకచేరి అలరించింది. చెన్నైకి చెందిన విశాల్, శాంత సుబ్రమణ్యం బృందం ఈ వాయిద్యకచేరి నిర్వహించింది. పలువురు వాగ్గేయకారులు రచించిన భక్తిసంకీర్తనల్ని కళాకారులు తమ వాయిద్యాలపై పలికించి మైమరపించారు. కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.



శ్రీవారి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో మాజీ కేంద్రమంత్రి మునియప్ప



పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ మృత్యున్‌శర్మ



అనంతపురం రేంజ్ డీఐజీ ప్రభాకరరావు



అడిషనల్ డీజీ రమేష్, బీఎస్‌ఎఫ్ డీజీ ఆంజనేయులు



కుటుంబ సభ్యులతో తమిళనాడు డీజీ రాధాకృష్ణ



తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి



బీఎస్‌ఎన్‌ఎల్ డైరెక్టర్ మిట్టల్



ముఖ్యమంత్రి పీఎస్ రాజమౌళి

జయలలిత మృతిపై విచారణ ఆదేశాలు హర్షణీయం



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మృతిపై విచారణకు ఆదేశించడంతో అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి

- అలిపిరి పాదాల వద్ద తమిళనాడు తెలుగు యువశక్తి పూజలు

తిరుపతి కల్చరల్: దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత మృతిపై తమిళనాడు ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించడం పట్ల తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు అలిపిరి పాదాల మండపం వద్ద శ్రీవారికి పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో జయలలిత మరణంపై సీబీఐ విచారణ చేపట్టాలని చెన్నై నుంచి తిరుపతికి వచ్చి ర్యాలీ నిర్వహించి అలిపిరి పాదాల మండపంవద్ద శ్రీవారి హుండీలో వినతి పత్రం సమర్పించి మొక్కుకోవడం జరిగిందన్నారు. స్వామి ఆశీస్సులతో నేడు తమిళనాడు ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి జయలలిత మృతిపై నెలకొన్న అనుమానాల నివృత్తికై జ్యుడీషియల్ విచారణకు ఆదేశాలు జారీతో ప్రస్తుతం విచారణ ప్రారంభం కానుందని తెలిపారు. ఈమేరకు అలిపిరి వద్ద మొక్కులు తీర్చుకోవడం జరిగిందన్నారు. గతంలో జలలిత మృతిపై ప్రధాని మోడీని కలిసి సీబీఐ విచారణ కోసం విజ్ఞప్తి చేయడంతో పాటు సుప్రీం కోర్టులో కేసు దాఖలు చేశానని తెలిపారు. 75 రోజుల పాటు చెన్నై అపోలో అసుపత్రిలో జయలలిత చికిత్స సమయంలో వీఐపీలను, కుటుంబ సభ్యులను చూసేందుకు అనుమతించక పోవటం, ఆసుపత్రిలో సీసీటీవీలు లేకపోవటంపై, అమ్మ ఆరోగ్యంగా ఉందని చెప్పి హఠాత్తుగా మృతి చెందిందని తెలపడంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ కేసు దాఖలు చేశామన్నారు. దీనిపై ప్రస్తుతం ప్రభుత్వం విచారణకు ఆదేశాలు ఇవ్వడం సంతోషకరమన్నారు. జ్యుడీషియల్ విచారణలో జయలలిత మృతిలో బా ధ్యులుగా అనుమానిస్తున్న వారు విదేశాలకు వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి జయలలిత మృతిపై ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

నకిలీ బ్యాటరీలు స్వాధీనం


మొబైల్‌షాపులో తనిఖీలు చేస్తున్న సీఐ రాంకిషోర్, సిబ్బంది

తిరుపతి సిటీ : శ్రీదేవి కాంప్లెక్స్‌లో నకిలీ సెల్‌ఫోన్ బ్యాటరీలు, పోచ్‌లు, ఇతర వస్తువులు విక్రయిస్తున్న షాపు యజమాని గోవిందును ఈస్టు సీఐ పగడాల రామ్ కిషోర్ శనివారం అదుపులోకి తీసుకున్నారు. షాపులో వున్న సెల్‌ఫోన్ బ్యాటరీలు, పోచ్‌లు, ప్యాడ్‌లు స్వాధీనం చేసుకున్నారు. సీఐ కథనం మేరకు ఇన్‌టెక్స్ కంపెనీ పేరుతో నకిలీ బ్యాటరీలు, పోచ్‌లు శ్రీదేవి కాంప్లెక్స్‌లోని 93వ షాపులోని గోవింద అనే వ్యక్తి విక్రయిస్తున్నట్టు ఫిర్యాదు అందిందన్నారు. ఫిర్యాదు మేరకు తనతోపాటు పోలీసు సిబ్బంది గోపి, ఈశ్వర్, చలపతి ఆ షాపులో సోదాలు నిర్వహించి నకిలీ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్టు సీఐ తెలిపారు.

'వేణుమాధవ్‌ను ఆసుపత్రిలో చేర్చాలి'

తిరుపతి రూరల్ : సినిమా అవకాశాలు లేకపోవడం వల్ల పిచ్చిపట్టిన వేణుమాధవ్, అగ్రిమెంట్ ఆర్టిస్టులాగా వచ్చి చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు చొక్కారెడ్డి జగదీశ్వర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో వేణుమాధవ్ వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌పై చేసిన విమర్శలను ఖండించారు. పిచ్చిపట్టిన వేణుమాధవ్‌ను నంద్యాలకు పట్టుకువచ్చిన చంద్రబాబు, ఆ పిచ్చిగోలను జనాలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనులకు, హడావుడి మాయలకు తేడా తెలియని డ్రామా ఆర్టిస్ట్, భజన చేయడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించాడు. భూమా నాగిరెడ్డిపై కుట్ర పూరితంగా అట్రాసిటీ కేసు పెట్టి వేధించిన ప్పుడు ఈ తమ్ముడు ఏ సందులో దాక్కున్నాడని ప్రశ్నించాడు. జగన్‌పై పిచ్చి కూతలు మానుకోవాలని హితవు పలికారు.

తిరుపతిలో కుండపోత వర్షం

తిరుపతి మెడికల్ : తిరుపతిలో శనివారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. దీంతో నగరంలోని పల్లపు ప్రాంతాల్లోకి నీరు వచ్చి చేరింది. ఉదయం నుంచి ఎండ వేడిమితో ఉక్కపోతకు గురైన నగరవాసులకు రాత్రి కురిసిన వర్షం కొంత ఉపశమనాన్ని కలిగించింది. అయితే పల్లపు ప్రాంతంలోని కాలనీల ప్రజలను వర్షం ఉక్కిరిబిక్కిరి చేసింది. వర్షందాటికి నగరంలోని కాలువలు, డ్రైన్లు వర్షపు నీటితోపాటు మురుగునీరు రోడ్లపైకి చేరి వరదలా ప్రవహించింది. దీంతో నగరంలో జన జీవనం స్తంభించింది. ఇళ్లలోకి నీళ్లు చేరాయి. దాదాపు అరగంట పాటు పడిన వర్షం నగరంలోని చిన్న వ్యాపారులకు నష్టం మిగిల్చింది. రోడ్లపైన వ్యాపారాలు చేసుకుని జీవించే పండ్లు, బట్టలు, ఇతరత్రా వ్యాపారుల వస్తువులు తడిసి ముద్దయ్యాయి. ఎస్వీ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షంతో పాటు గాలి వీయడంతో విద్యుత్ లైన్ల నుంచి మంటలు చెలరేగాయి. దీంతో పలువురు భయంతో పరుగులు తీశారు. రాత్రి వరకు కూడా జల్లులు కురుస్తూనే ఉన్నాయి.

నిరంతరం ప్రజల్లోనే ఉండండి


మునియప్పతో చిట్టిబాబు

తిరుపతి అర్బన్: రాష్ట్రంలో టీడీపీ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృతంగా ప్రచారం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులన్నీ నిరంతరం ప్రజల్లోనే ఉండాలని కేంద్ర రైల్వేశాఖ మాజీ మంత్రి, కర్నాటక రాష్ట్రం కోలారు ఎంపీ డి.మునియప్ప సూచించారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన ఆయనను కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గొడపేరు చిట్టిబాబు శనివారం తిరుపతిలో కలిశారు. పలువురు కాంగ్రెస్ నాయకులతో కేంద్ర మాజీమంత్రి సమావేశమై జిల్లా కాంగ్రెస్ పనితీరుపై ఆరా తీశారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన కోలారుకు వెళ్లారు.

ప్రశాంతంగా గ్రూప్-1 మెయిన్స్

యూనివర్సిటీ క్యాంపస్: తిరుపతిలోని రెండు కేంద్రాల్లో శనివారం గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించారు. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్ పేపర్-1 శ్రీపద్మావతి డిగ్రీ కళాశాల, శ్రీపద్మావతి జూనియర్ కళాశాలల్లో నిర్వహించారు. 831 మంది పరీక్షకు హాజరుకావాల్సివుండగా 542 మంది హాజరయ్యారు. 65 శాతం హాజరు నమోదైనట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షల్లో జిల్లా రెవెన్యూ అధికారి రజియాబేగం పర్యవేక్షించారు.

ఎస్వీయూ వార్షిక క్రీడా పోటీలకు నిధులు


బోర్డు మీటింగ్‌లో పాల్గొన్న వీసీ దామోదరం

తిరుపతి స్పోర్ట్స్ : ఎస్వీయూ వార్షిక క్రీడా పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన నిధులను ఖర్చు చేస్తున్నట్టు వీసీ దామోదరం తెలిపారు. శనివారం ఎస్వీయూ వీసీ చాంబర్‌లో స్పోర్ట్స్ బోర్డు మీటింగ్ నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ ఏ సంవత్సరం కూడా చాంపియన్స్‌కు అందించే క్యాష్ అవార్డును రూ.2వేల నుంచి 5వేలకు పెంచుతున్నట్టు తెలిపారు. దీంతోపాటు ప్రతి ఏటా క్రీడాకారులకు అందించే స్పోర్ట్స్, స్కాలర్‌షిప్‌లను రూ.4 వేల నుంచి 5వేలకు పెంచినట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొని పతకాలను సాధించిన వారికి యూనివర్సిటీ నిర్వహించే పరీక్షల్లో గ్రేస్ మార్కులు ఇవ్వడానికి ఒక ప్రత్యేక కమిటీని వేయనున్నట్టు స్పష్టం చేశారు. ఎస్వీయూ తారకరామా స్టేడియం అభివృద్ధికోసం సీఎం రూ.6 కోట్లను మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. చైనాలోని తైపీలో నిర్వహిస్తున్న ప్రపంచ విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీలలో ఎస్వీయూకు చెందిన సాయి చరణ్‌రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. అతనికి అయ్యే ఖర్చులు పూర్తిగా ఎస్వీయూ భరిస్తుందని తెలిపారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ న్యూఢిల్లీవారు ఎస్వీయూలో అంతర్ విశ్వవిద్యాలయ టెన్నిస్ పోటీలను నిర్వహించేందుకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. దీని నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయించినట్టు ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ దేవరాజులు, ఈసీ మెంబర్లు డాక్టర్ రాట కొండ గురుప్రసాద్, బాలసిద్ధముని, ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సవరయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, వ్యాయామ విభాగం డైరెక్టర్లు అవల్దార్ గిరిధర్‌రాజు, ప్రదీప్‌కుమార్, సత్యవాణి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు జరిగే ప్రాంతాలు : ఎస్వీయూ వార్షిక అంతర్ కళాశాలల ఆటల పోటీలు నిర్వహించేందుకు జిల్లాలోని పలు కళాశాలలు ముందుకు వచ్చినట్టు వీసీ దామోదరం తెలిపారు. వాటిలో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, చెస్, వాలీబాల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. శ్రీకాళహస్తి ఎస్సీపీ పురుషుల ప్రభుత్వ కళాశాలలో టేబుల్ టెన్నిస్, కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్, బ్యాడ్మింటన్ జరుగుతాయన్నారు. తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో జూడో, టెన్నిస్, బాస్కెట్‌బాల్ పోటీలు వుంటాయన్నారు. పుంగనూరు ఎస్ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఖోఖో, సాఫ్ట్‌బాల్, టగ్ ఆఫ్‌వార్, పురుషుల పోటీలను నిర్వహిస్తామన్నారు. ఎస్వీయూ అంతర్ కళాశాలల ఆటల పోటీలను శ్రీకాళహస్తి మహిళా ప్రభుత్వ కళాశాలకు, ఎస్వీయూ అంతర్ కళాశాల స్త్రీ, పురుషుల అథ్లెటిక్ పోటీలు జరుగుతాయన్నారు.

విభాగాధిపతులపై చర్యలు తీసుకోండి


రిజిస్ట్రార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూలోని హిందీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఆ సంఘం నాయకులు శనివారం రిజిస్ట్రార్ దేవరాజును కలిసి ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు. ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆ రెండు విభాగాల అధిపతులు నియంతలుగా మారి వేధింపులు, అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. హిందీ విభాగంలో విభాగాధిపతి మహిళా పరిశోధక విద్యార్థులను వేధిస్తున్నారన్నారు. దీనిపై గతంలోనే ఆయనపై ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితంలేదన్నారు. ఆయన తన వైఖరిని మానుకోలేదని పేర్కొన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అక్రమాలకు నిలయంగా మారిందన్నారు. ప్రైవేటు కళాశాలల నుంచి డబ్బులుతీసుకుని అక్రమంగా మార్కులు వేస్తున్నారన్నారు. మెరిట్ విద్యార్థులను ఫెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. క్రీడాకారులకు ఇవ్వాల్సిన టీషర్టు, ట్రాక్ షూ, ఇతర మెటీరియల్స్‌లో అవినీతికి పాల్పడుతున్నారన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రసన్నకుమార్, ఇతర నాయకులు అనిల్, శ్రీధర్, భూపతి, మహేష్, సురేంద్ర తదితరులు వున్నారు.

సంకల్పంతోనే శక్తివంతమైన భారత్

- సంకల్ప్ సిద్ధి కార్యక్రమంలో ఎంపీడీవో రూపేంద్రనాథ్‌రెడ్డి
- పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్

తిరుపతి రూరల్ : దేశాన్ని పట్టిపీడిస్తున్న అపరిశుభ్రత, పేదరికం, అవినీతి, ఉగ్రవాదం, మతతత్వం, కులతత్వం అనే మహమ్మారిలను తరిమికొట్టేందుకు ప్రతి భారతీయుడు సంకల్ప ప్రతిన బూనాలని, అప్పుడే శక్తివంతమైన భారతదేశం సాధ్యమవుతుందని తిరుపతి రూరల్ ఎంపీడీవో రూపేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు 'నవీన భారత ఉద్యమం2017-2022' పథకంలో భాగంగా తిరుపతి రూరల్ మండలంలో ప్రతి పంచాయతీలో సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభలు నిర్వహించి ప్రజల చేత నవ భారత నిర్మాణ ప్రతిజ్ఞ చేయించారు. తిరుచానూరు పంచాయతీలో జరిగిన ఈ గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఆరు దుష్ట శక్తులను దేశం నుంచి తరిమేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఐదేళ్ల పాటు ఈ సంకల్ప్ దీక్షను ప్రారంభించినట్టు తెలిపారు. ప్రతి భారతీయుడు ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంకల్ప్ దీక్ష లక్ష్యాలను రూరల్ తహసీల్దార్ రాజగోపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ఆర్ఐ శివకుమార్, ఎంపీటీసీలు విజయకుమార్, అరుణాచలం, వార్డు సభ్యుడు మునీంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

చీటింగ్ కేసుల్లో

నిందితులకు రిమాండ్

తిరుపతి లీగల్: ఏటీఎం సెంటర్‌లో ఓ వ్యక్తిని మోసం చేసి సొమ్ము కాజేసిన కేసులో కర్నాటక కోలార్‌జిల్లా మాలూర్‌కు చెందిన వి.తిమ్మరాయప్పకు 15రోజులు రిమాండ్ విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్‌జడ్జి సన్యాసినాయుడు శనివారం సాయంత్రం ఆదేశాలు జారీ చేశారు. కరకంబాడి పంచాయతీ దొడ్డమిట్టకు చెందిన ఎస్.ఈశ్వరప్రసాద్ ఫిర్యాదు మేరకు తిరుపతి ఈస్టు పోలీసులు కేసు నమోదు చేసి తిమ్మరాయప్పను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

వీవీఆర్ హౌసింగ్ సంస్థలో పనిచేస్తూ ఇళ్లస్థలాలు ఇస్తామంటూ కంతులవారీగా డబ్బు తీసుకుని స్థలాలను ఇవ్వక మోసం చేసిన కేసులో శ్రీకాళహస్తి ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన పసరయ్యనాయుడు, తిరుచానూరు రోడ్డు శ్రీనివాసపురానికి చెందిన కె.వెంకటచంద్రలకు సెప్టెంబర్ ఒకటో తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి ఐదవ అదనపు జూనియర్ జడ్జి పి.విజయ శనివారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి సీసీఎస్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

పరీక్షా విధానంపై అవగాహన

తిరుపతి లీగల్ : జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల రాతపరీక్షకు ఆదివారం ఇన్విజిలేటర్లుగా, ఇతర విధులు నిర్వహించడానికి వెళ్లనున్న కోర్టు సిబ్బందికి జిల్లాజడ్జి దుర్గారావు పరీక్షలో సిబ్బంది ఎలా వ్యవహరించాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశం తిరుపతి కోర్టు ఆవరణలోని న్యాయమూర్తుల గెస్ట్ హౌస్‌లో జరిగింది. ఈ సమావేశంలో తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి నరసింహారాజు, అదనపు జిల్లా జడ్జిలు రాంగోపాల్, శ్యామ్‌సుందర్, నాగేశ్వరరావు, పురుషోత్తంకుమార్, సీనియర్ సివిల్‌జడ్జిలు ఏడుకొండలు, శ్రీరామచంద్రుడు, జూనియర్ సివిల్ జడ్జిలు మల్లీశ్వరి, శశిధర్‌రెడ్డి, సాయికుమారి, విజయ, సన్యాసినాయుడు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నారసింహం.. భజే



తిరుపతి కల్చరల్ : భరతనాట్య కళానికేతన్ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి ప్రదర్శించిన నృత్య నివేదనం రమణీయంగా సాగింది. భరతనాట్య కళానికేతన్ దశ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా రెండో రోజు తమకు విద్య నేర్పిన చెన్నైకి చెందిన అంతర్జాతీయ కళాకారుడు ఎంవీ.నరసింహాచారిని స్మరిస్తూ శ్రీనివాస్, ధనుశ్రీల ఆధ్వర్యంలో 18 మంది శిష్య బృందం భరతనాట్య నృత్య రూపకాన్ని నివేదించింది. గురువు నరసింహాచారి రచన, కొరియోగ్రఫీ చేసిన అనేక సంకీర్తనలకు చక్కటి అభినయంతో నర్తించి గురువుకు నీరాజనాలు అందించారు. నారసింహం భజేయం.. అంటూ కళాకారులు చేసి నృత్యం ఆకట్టుకుంది. తులసీదాస్ రచన చేసిన రామాయణ విశిష్టత నృత్య రూపకం అబ్బురపరిచారు. పంచేద్రియాలతో భగవంతుని స్తుతించే విధానాన్ని కళాకారులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. తర్వాత కళాకారులు అద్భుత రీతిలో నృత్యాలను ప్రదర్శించి గురుతుల్యతను చాటుకున్నారు. అనంతరం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా టీటీడీ ప్రాజెక్ట్‌ల ప్రత్యేకాధికారి ఎన్.ముక్తేశ్వరరావు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి హాజరై ప్రసంగించారు. ప్రముఖ కళాకారులు శివకుమార్, శైలజా శివకుమారలాస్య, లావణ్య, కీర్తన, కార్తీక, మంజీర, రమ్య, రితిక, హిషిక తదితరులు పాల్గొన్నారు.







పార్కుల పరిశీలన



పార్కును పరిశీలిస్తున్న కమిషనర్ హరికిరణ్

తిరుపతి తుడా : తిరుమల బైపాస్ రోడ్డులోని ప్రకాశం పార్కులో సందర్శకులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరికిరణ్ ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులతో కలసి శనివారం ఆయన మున్సిపల్ పార్కు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పార్కుల్లో తాగునీరు, టాయ్‌లెట్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. వాటర్ ఫౌంటైన్ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం టర్న్‌స్టైల్ ఎంట్రెన్స్‌ను, స్పీడ్‌బేక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను పరిశీలించారు. పార్కులోపల, తిరుమల బైపాస్‌రోడ్డులో ఉన్న ఈ టాయ్‌లెట్లను, హరేరామ-హరేకృష్ణ రోడ్డులోని ఈ టాయ్‌లెట్‌ల పరిశీలించారు. పార్కులో చేపట్టిన అభివృద్ధిపనులను కమిషనర్ పరిశీలించారు. కార్పొరేషన్ సెక్రటరీ బాలస్వామి, మున్సిపల్ ఇంజినీర్ మహ్మద్‌జాని, డీఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈ లలిత పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్‌లో అధ్యాపకులు

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీ వ్యవసాయ కళాశాలలో శనివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది కళాశాల భవనం చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో అసోసియేషన్ డీన్ రాజరాజేశ్వరి, అధ్యాపకులు కోటేశ్వరరావు, హరిప్రసాద్‌రెడ్డి, సత్యగోపాల్, మంజుల, శైలజ పాల్గొన్నారు.

సీఎంకు వినతుల వెల్లువ

తిరుపతి సిటీ: తిరుపతి పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతులు వెల్లువెత్తాయి. ఆయనను శ్రీపద్మావతి అతిథిగృహంలో శనివారం పలువురు బాధితులు కలిశారు. వారిలో తిరుమల శేషాచల వాస్తవ్యులు అయిన వెంకీ సీఎంకు వినతి పత్రం సమర్పించారు. తిరుమల నిర్వాసితులైన 48 కుటుంబాలకు జీవనోపాధి కోసం దుకాణాలు కేటాయిస్తామని 2009లో టీటీడీ పాలకమండలి సమావేశంలో తీర్మానించిందని, కానీ ఇంతవరకు దుకాణాలు కేటాయించలేదని పేర్కొన్నారు. కొర్లగుంటకు చెందిన మునెమ్మ తన బిడ్డకు మానసిక పరిస్థితి బాగోలేదని వాపోయింది. లైసెన్సులు పొందిన ప్రయివేట్ సర్వేయర్లు పలు సమస్యలపై సీఎంకు విన్నవించారు. ఎస్వీబీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదని పేర్కొన్నారు. ఎంఎల్‌సీ గౌనివారి శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు సుగుణమ్మ, తలారీ ఆదిత్య, తుడా చైర్మన్ నరసింహయాదవ్, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, టీటీడీ జేఈవోలు శ్రీనివాసారాజు, పోలా భాస్కర్, కలెక్టర్ పీఎస్.ప్రద్యుమ్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో ప్రతిభ



నూతన్‌ను అభినందిస్తున్న సునీల్‌కుమార్‌రెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి ఎయిర్‌బైపాస్ రోడ్డులోని రెడ్‌చెర్రీస్ పాఠశాల విద్యార్థి సి.నూతన్ చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. నగరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో జూనియర్ విభాగంలో అతను మొదటి బహుమతిని గెలుచుకున్నాడు. ప్రతిభ కనబరచిన విద్యార్థిని శనివారం ఆ పాఠశాల డైరెక్టర్ ఎన్.సునీల్‌కుమార్‌రెడ్డి అభినందించారు.

'కొండ' చిలువ



తిరుమల జేఈవో క్యాంప్ కార్యా లయం గోకుల భవనం వద్ద శనివారం రాత్రి తిష్టవేసిన కొండ చిలువ

- సాక్షి, తిరుమల

యోగానందలో ఫ్రెషర్స్ డే సంబరాలు

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి సమీపంలోని యోగానంద ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి. ప్రథమ సంవత్సర విద్యార్థులను ఆహ్వానిస్తూ సీనియర్లు ఘనంగా స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్బరామయ్య మాట్లాడుతూ లక్ష్య సాధనకు ప్రణాళికను ఏర్పరుచుకుని మొదటి సంవత్సరం నుంచే కృషి చేయాలని పిలుపునిచ్చారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల చైర్మన్ దేవపట్ల మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డే సంబరాల్లో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

రైల్వే స్టేషన్‌లో ఆర్టీసీ ఆర్ఎం పరిశీలన

తిరుపతి అర్బన్ : తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఆర్టీసీ సిబ్బందికి కల్పిస్తున్న వసతులపై ఆర్ఎం నాగశివుడు శనివారం పరిశీలించారు. మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ఏర్పాటు చేసిన ఆర్టీసీ టికెట్ బుకింగ్ కౌంటర్‌ను పరిశీలించి యాత్రికులకు సౌకర్యంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే పరిధిలో ప్రైవేటు వాహనదారులతో ఇబ్బందులు రాకుండా ఆర్టీసీ సిబ్బందికి సూచనలు ఇస్తున్నట్టు వెల్లడించారు. అనంతరం రైల్వే ప్రయాణికులకు ఆర్టీసీ లింకు టికెట్ల విధానాన్ని పరిశీలించారు.



వన్యప్రాణులను రక్షించుకుందాం

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి రాఘవేంద్రనగర్‌లోని రత్నం గ్లోబల్ పాఠశాలలో శనివారం ప్రీప్రైమరీ విద్యార్థులతో సేవ్ వైల్డ్ లైఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో అడవిని తలపించేలా చిత్రీకరించి అందులో వన్యప్రాణుల బొమ్మలను అలంకరించారు. జంతువుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. రోజురోజుకీ అంతరించిపోతున్న వన్యప్రాణులను రక్షించుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.రవి తెలిపారు.

SUNDAY SPECIAL

నడిరేయి ఏజాములో..



రాత్రి 3.19 గంటలు స్వర్ణకాంతులీనుతున్న ఆనంద నిలయం

తొలి సంధ్య వేళలో సప్తగిరులను హత్తుకునే తెలిమంచుతెరలు.. ఆనందనిలయుడి దర్శనానికి ఆతృత పడే భక్తులు.. గోవింద నామస్మరణతో మార్మోగే తిరుమల. 'కౌసల్యా.. సుప్రజా రామా..' అంటూ సుప్రభాతం నుంచి అర్ధరాత్రి ఏకాంత సేవ వరకు వేంకటనాథుడికి ఎన్ని సేవలో. మరోవైపు అర్ధరాత్రి ఆలయం మూసి వేసినప్పటి నుంచి తొలి సంధ్యలో భానుడి కిరణాలు ప్రసరించే వరకు చలిగాలుల గిలిగింతలు, భక్తుల నిరీక్షణ, సేవల కోసం ఏర్పాట్లు, అంగప్రదక్షిణ భక్తుల ఆనంద డోలికలు ఇలా.. ప్రకృతికి ఆల వాలమైన తిరునగరి సౌందర్య చిత్రమాలిక..

–సాక్షి,తిరుమల,(ఫొటోలు మోహన్‌కృష్ణ)



రాత్రి 1.25 గంటలు బంగారు వాకిలికి తాళాలు వేసేందుకు వెళుతున్న అర్చకులు

రాత్రి 1.29 గంటలు మహద్వారం తలుపుల మూసివేత



రాత్రి 2.20 గంటలు బోసిపోయిన అఖిలాండం



రాత్రి 2.24 గంటలు

రాత్రి 2.26 గంటలు ఆలయంలోకి అర్చకులు (ఇన్‌సెట్‌లో) తలుపులు తెరిచేందుకు సన్నిధి గొల్లతో వస్తున్న అర్చకులు



రాత్రి 1.30 గంటలు నిర్మానుష్యంగా ఆలయ ప్రాంగణం



రాత్రి 2.15 గంటలు ఆదమరచి నిద్రిస్తున్న భక్తులు



రాత్రి 2.38 గంటలు సుప్రభాత సేవ కోసం వెళుతున్న భక్తులు



రాత్రి 2.00 గంటలు తిరుపతికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న వాహనాలు



రాత్రి 3.08 గంటలు ఆలయంలోకి జల ప్రసాదం



రాత్రి 2.45 గంటలు దుకాణాల వద్ద బాదంపాలు తాగుతున్న భక్తులు



వేకువ జామున 4.30 గంటలు సందడి లేని కూడలి



వేకువ జామున 4.30 గంటలు తిరుపతికి వెళ్లేందుకు సిద్ధంగా..



వేకువ జామున 4.40 గంటలు అందుబాటులో సాక్షి దిన పత్రిక



వేకువ జామున 5.42 గంటలు సర్వ దర్శనం క్యూలో భక్తులు



వేకువ జామున 6.00 గంటలు ఆక్టోపస్ కమాండోల జాగింగ్



వేకువ జామున 5.45 గంటలు తొలి సంధ్యలో తిరుమల